# నవభూమి

## తెలంగాణ అనుబంధం

25 అక్టోబర్,2024 శుక్రవారం పేజీలు:14

www.epaper.navabhoomi.in






## అధికారులు సమన్వయంతో

# పని చేయాలి

- ❑ పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలి
- ❑ పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ




**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, అక్టోబర్ 24:** పలు ప్రభుత్వ శాఖల అధికారులతో జోనల్ కమీషనర్ ఆర్.ఉపేందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన శేరిలింగం పల్లి జోన్ స్థాయి సమన్వయ సమావేశానికి పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గురువారం శేరిలింగంపల్లి జోన్ కార్యాలయం సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశానికి పోలీసు, ట్రాఫిక్, ఇంజనీరింగ్, ఆర్ అండ్ బీ, ఇరిగేషన్, రెవెన్యూ, విద్యుత్, అర్బన్ బయోడైవర్సిటీ, ఎస్ఆర్డీపీ, జలమండలి, హెచ్ఆర్డీసీఎల్, ఇంజనీరింగ్ టౌన్ ప్లానింగ్, స్ట్రీట్ లైట్స్, అర్బన్ బయోడైవర్సిటీ, ఆరోగ్యం, పారిశుద్ధ్యం సహా పలు విభాగాధిపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి పలు విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. నానాటికీ పెరుగుతున్న జనాభా, ట్రాఫిక్ వాహనాల వినియోగం, ప్రజా సౌకర్యాల నేపథ్యంలో క్షేత్రస్థాయిలో మరింత పకడ్బందీగా కృషి చేయటం ద్వారా మరిన్ని సత్ఫలితాలు నమోదవుతా యన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజలు నివసించే ప్రాంతంగా ఐటీ పరిశ్రమలకు వేదికగా ఉన్నందున సమస్యలను వేగంగా పరిష్కరించి అభివృద్ధి పనులను మరింతగా వేగవంతం చేయాలన్నారు. రహదారుల విస్తరణ, కూడళ్ల అభివృద్ధి, డ్రైనేజీ సమస్యలు, రహదారులపై గుంతలు, ట్రాఫిక్ సమస్యల పరిష్కారంలో అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని చెప్పారు. ప్రధాన రహదారులపై ఉన్న ఫుట్ పాత్‌ల ఆక్రమణలను తొలగించాలని, పాదచారుల భద్రతకు అధిక ప్రాధాన్యతనివ్వాలని, చెరువుల సుందరీకరణ, పార్కుల అభివృద్ధిని చేపట్టాలని సూచించారు. మంజీరా పైప్ లైన్ రోడ్డు నిర్మాణం, గంగారం హనుమాన్ దేవాలయం నుంచి అపర్ణ వరకు వంద ఫీట్ల రోడ్డు, శ్రీదేవి థియేటర్-అమీన్ పూర్ 150 అడుగుల రహదారి విస్తరణ సహా లింక్ రోడ్ల నిర్మాణానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలన్నారు. అభివృద్ధి పనులకు అవసరమైన నిధుల మంజూరు కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళతామని, అభివృద్ధే ప్రధాన అజెండాగా ముందుకు సాగాలని పీఏసీ ఛైర్మన్ గాంధీ స్పష్టం చేసారు.

**ట్రాఫిక్ సమస్యలు లేకుండా చూడాలి:జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి**

రహదారుల విస్తరణకు ఆటంకంగా ఉన్న విద్యుత్ స్తంభాల మార్పును వేగవంతంగా చేపట్టాలని శేరిలింగం పల్లి జోనల్ కమిషనర్ ఆర్.ఉపేందర్ రెడ్డి పేర్కొన్నారు. ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి జంక్షన్‌లను మరింతగా విస్తరించాలని, ఉపయోగంలో లేని, ట్రాఫిక్‌కు ఆటంకంగా ఉన్న బస్సు షెల్టర్లను తొలగించనున్నామని తెలిపారు. లింగంపల్లి చౌరస్తాలో ఫ్లైఓవర్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, లింగంపల్లి చౌరస్తా నుంచి కూకట్‌పల్లి వరకు సర్వీసు రోడ్డును నిర్మించాలని జోనల్ కమీషనర్ సూచించారు. పలు చెరువులలో మురుగు నీరు కలుస్తున్నందున డైవర్షన్ చానళ్ల ద్వారా డ్రైనేజీని మళ్లించాలన్నారు. దుర్గం చెరువు వాకింగ్ ట్రాక్‌పైకి డైనేజీ నీరు చేరి వాకర్లకు తీవ్ర అసౌకర్యం కలుగుతున్నందున తక్షణ పరిష్కార చర్యలు చేపట్టాలని జోనల్ కమీషనర్ ఉపేందర్ రెడ్డి ఆదేశించారు. జలమండలి అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో తరచూ లీకవుతున్న డ్రైనేజీలకు తక్షణ మరమ్మతులు పూర్తిచేసి సమస్య పునరావృతం కాకుండా చూడాలన్నారు. రామచంద్రాపురం-పటాన్ చెరు సర్కిల్, యూసుఫ్‌గూడ సర్కిల్ పరిధిలో చెరువుల సుందరీకరణ, జంక్షన్ల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జడ్‌సీ సూచించారు. పాదచారుల సౌకర్యం కోసం నిర్మించిన ఫుట్ పాత్‌లపై నెలకొన్న ఆక్రమణలను జీహెచ్ఎంసీ, పోలీసు, ట్రాఫిక్ విభాగాలు సమన్వయంతో తొలగించి వాటిని పునరుద్ధరించాలన్నారు. పలు విభాగాల అధికారులు పూర్తిస్థాయి సమన్వయంతో పనిచేసి క్షేత్రస్థాయి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని చెప్పారు. ప్రధానంగా ట్రాఫిక్ సమస్యలు లేకుండా చూడాలని, సమన్వయ సమావేశంలోని అంశాలపై తగు పురోగతిని నిర్ణీత గడువులోగా చూపించాలని, తరచూ సమీక్షల ద్వారా మరింత మెరుగైన పరిస్థితుల కల్పనకు కృషి చేయాలని జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మాదాపూర్ జోన్ డీసీపీ జయరామ్, శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని డిప్యూటీ కమీషనర్లు పి.ముకుంద్ రెడ్డి, సురేష్, మోహన్ రెడ్డి, సుల్తానా, పలు విభాగాల అధికారులు, ప్రభుత్వ ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రూ.500 కోసం హత్య చేసిన కేసులో నిందితుడికి యావజ్జీవం

**రంగారెడ్డి జిల్లా-నవభూమిబ్యూరో:** రూ.500 కోసం ఓ మహిళను హత్య చేసిన నిందితుడికి న్యాయస్థానం జీవిత ఖైదు, రూ.10,000 జరిమానా విధించింది. సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలంలోని చౌటపల్లి గ్రామానికి చెందిన షేక్ బడేమియా(25) 2021 నవంబరు 12న హయత్‌నగర్‌లోని ఓ మద్యం దుకాణం ముందు ఒంటరిగా ఉన్న మహిళ (35) దగ్గర కొంత నగదు ఉన్నట్లు గుర్తించి ఆమెకు మద్యం ఆశ చూసి పెద్దఅంబర్‌పేట సమీపంలోని నిర్జన ప్రదేశంలోని కాలువ దగ్గరకు తీసుకెళ్లి మద్యం తాగించి హత్య చేశాడు. రూ.500 దొంగిలించి శవాన్ని కాలువలోకి తోసేసి పారిపోయాడు. చివరికి నిందితుడు 2021 డిసెంబరులో నల్గొండజిల్లా చింతపల్లి పోలీసులకు చిక్కాడు.



# బోనస్ కింద రూ.358 కోట్లు విడుదల

- ❑ సింగరేణి కార్మికులకు నేడే (శుక్రవారం)దీపావళి బోనస్ (పిఎల్ఆర్ఎస్) చెల్లింపు
- ❑ బోనస్ కింద రూ.358 కోట్లు విడుదల
- ❑ గత ఏడాది కన్నా ఇది రూ. 50 కోట్లు అధికం
- ❑ ఒక్కొక్క కార్మికునికి రూ.93,750 బోనస్ చెల్లింపు
- ❑ శుక్రవారం మధ్యాహ్నం కల్లా కార్మికుల ఖాతాల్లో బోనస్ జమ
- ❑ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు



**హైదరాబాద్, అక్టోబర్ 24, నవభూమి ప్రతినిధి-** దీపావళి బోనస్ గా పిలవబడే పి.ఎల్.ఆర్.ఎస్. (ప్రొడక్షన్ లింక్డ్ రివార్డ్ స్కీమ్) బోనస్ ను నేడు (శుక్రవారం) సింగరేణి కార్మికులకు చెల్లిస్తున్నట్లు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు గురువారం సచివాలయంలో ప్రకటించారు. దీని కోసం సింగరేణి సంస్థ 358 కోట్ల రూపాయలను విడుదల చేయాలని సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్ ను ఆదేశించారు. గురువారం రాష్ట్ర సచివాలయంలో సింగరేణిపై సమీక్ష సందర్భంగా ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. గత ఏడాది చెల్లించిన దీపావళి బోనస్ కన్నా ఇది రూ.50 కోట్లు అధికం కావడం విశేషం. శుక్రవారం మధ్యాహ్నం కల్లా దీపావళి బోనస్ ను కార్మికుల ఖాతాల్లో జమ చేయాల్సిందిగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు స్పష్టం చేశారు. దీపావళి బోనస్ కింద ఒక్కొక్క కార్మికుడు రూ.93,750 లు అందుకోనున్నారు. దీపావళి బోనస్ సంస్థలో పనిచేస్తున్న దాదాపు 40,000 మంది కార్మికులకు వర్తిస్తుంది. జే.బీ.సీ.సీ.ఐ. విధానాల్లో భాగంగా కంపెనీలు సాధించిన ఉత్పత్తి పరిమాణం ఆధారంగా కార్మికుల శ్రమకు ప్రోత్సాహకంగా ఈ బోనస్ ను చెల్లించే పద్ధతి గత కొన్నేళ్లుగా అమలులో ఉంటోంది. ఈ ఏడాది కూడా కోల్ ఇండియా స్థాయిలో తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా దీపావళి పండుగకు ముందే చెల్లింపులు జరిగేలా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు ఆదేశాలిచ్చారు.

**ఈ నెలలో దీపావళి బోనస్ తో కలిపి కార్మికులకు దాదాపు రూ.1250 కోట్ల చెల్లింపులు :**

కాగా ఇటీవలే సింగరేణి ఉద్యోగులందరికీ 33 శాతం లాభాల వాటా కింద 796 కోట్ల రూపాయలను కంపెనీ పంపిణీ చేసిన విషయం తెలిసిందే. ఒక్కొక్క కార్మికుడికి సగటున 1 లక్షా 90 వేల రూపాయలు అందాయి. అలాగే ఔట్ సోర్సింగ్ సిబ్బందికి రూ.5 వేల చొప్పున చెల్లించారు. అలాగే పండుగ అడ్వాన్స్ కింద ఒక్కొక్క కార్మికునికి 25వేల రూపాయలు చొప్పున మరో 90 కోట్ల రూపాయలను కంపెనీ చెల్లించింది. ఇప్పుడు దీపావళి బోనస్ కింద ఒక్కొక్కరికి సగటున రూ.93,450లు లభిస్తాయి. మొత్తమ్మీద ఈ నెల రోజుల వ్యవధిలో దీపావళి బోనస్, లాభాల వాటా, పండుగ అడ్వాన్స్ కింద రూ.1250 కోట్ల ను కంపెనీ చెల్లించింది. ఈ విధంగా సగటున సింగరేణి ఉద్యోగులు ఈ నెల రోజుల కాలంలో ఒక్కొక్కరు సుమారు మూడు లక్షల రూపాయల వరకు అందుకున్నారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఆదేశాలపై సింగరేణి సంస్థ సీఎండీ ఎన్. బలరామ్ బోనస్ చెల్లింపుపై తగు ఏర్పాటు చేయాలని ఆయన పర్సనల్ ఫైనాన్స్ విభాగం అధికారులను ఆదేశించారు. ఈ బోనస్ డబ్బులను దుబారా చేయవద్దని, ప్రభుత్వ పొదుపు సంస్థల్లో దాచుకోవాలని లేదా కుటుంబ అవసరాలకు అనుగుణంగా జాగ్రత్తగా వెచ్చించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



**రాయపర్తి 24 అక్టోబర్ (నవభూమి) :** రాయపర్తి మండలం కొత్తూరు గ్రామంలో ఆకారపు ఉపేంద్ర గారు ఇటీవల అనారోగ్యంతో మరణించగా, ఈ రోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు .ఈకార్యక్రమం లో బిల్లా సుధీర్ రెడ్డి ,రంగు కుమార్ ,ఎండి నయిమ్, పూస మధు ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల ధర్మ యుద్ధ సన్నాహక సదస్సును జయప్రదం చేయండి



**చొప్పదండి, అక్టోబర్ 24 (నవభూమి):** జగిత్యాల లో ఈనెల అక్టోబర్ 27న జరిగే మాదిగల ధర్మయుద్ధ సన్నాహక సదస్సు ను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కనకం అంజిబాబు అన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సీపెల్లి నరేష్ మాదిగ, వేముల మహేష్ మాదిగ ,దీకొండ మహేష్ భూపతి మాదిగ ,మోదంపల్లి శేఖర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## బాలే రమ్యకు ఆర్థిక సహాయం అందించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**రాయపర్తి 24 అక్టోబర్ (నవభూమి ):** రాయపర్తి మండలం బురహన్ పల్లి గ్రామానికి చెందిన బాలే ఎల్లయ్య కూతురు బాలే రమ్య సిట్ సంపాదించగా రమ్యని అభినందించి 10,000 రూపాయలుఆర్థిక సహాయం అందించిన మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఈ కార్యక్రమంలోబురహన్ పల్లి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ గొల్లపల్లి రమేష్, సీనియర్ నాయకులు ముంజాల రవీందర్, శ్రీను తాళ్లపల్లి రాజుతదితరులు పాల్గొన్నారు.

## పరువు నష్టం దావా కేసులో దీపా దాస్ మున్షి నాంపల్లి కోర్టుకు

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి :** కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి దీపా దాస్ మున్షి పై బీజేపీ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ చేసిన అనుచిత వ్యాఖ్యలపై వేసిన పరువు నష్టం దావా కేసులో దీపా దాస్ మున్షి గురువారం రోజు నాంపల్లి కోర్టుకు వచ్చారు టీపీసీసీ ప్రచార

## దుర్గం చెరువు గ్రామంలో పాఠశాల ప్రధాని గోడ కూలిపోయి సంవత్సరాలు గడుస్తున్నా పట్టించుకునే నాథుడే కరువు

**మోమిన్ పేట అక్టోబర్ 23 నవభూమి ప్రతినిధి–** మోమిన్ పేట మండలంలోని దుర్గం చెరువు ప్రాథమి కొన్నత పాఠశాల కు ఉన్న ప్రహరీ గోడ కూలిపోయి సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటివరకు పట్టించుకునే నాథుడే కరువయ్యాడని స్థానికులు ఆరోపిస్తున్నారు చిన్నపిల్లలు పాఠశాలలకు వెళ్లాలంటే పాములు క్రింది కీటకాలు తేలు వంటివి వస్తున్నాయని ఉపాధ్యాయులు సైతం భయాందోళనలో గురి అవుతున్నారు గత ప్రభుత్వంలో పాఠశాల ప్రవారీ కూడా నిర్మాణానికి ప్రతిపాదన తయారు చేసిన ఇప్పటివరకు మంజూరు కాలేదు ఇప్పటికైనా స్థానిక శాసనసభ్యులు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రత్యేక చొరవ తీసుకొని విద్యాలయాళపై దృష్టి సారించి ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పనకై కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు గతంలో పనిచేసిన సర్పంచులు ఎంపీటీసీలు పట్టించుకోకపోవడం వల్లే ఇలాంటి దుస్థితి ఏర్పడిందని వారు



ఆరోపిస్తున్నారు పిల్లల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని వెంటనే ప్రవారీ గోడ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను దుర్గం చెరువు గ్రామస్తులు కోరుతున్నారు

## గుంతల మయంగా మారిన నవాబుపేట శంకర్‌పల్లి రోడ్లు

- పెంచుకొని అధికార యంత్రాంగం

**వికారాబాద్ అక్టోబర్ 23 నవభూమి జిల్లా ప్రతినిధి–** గుంతల మయంగా మారిన నవాబుపేట రోడ్లు పట్టించుకోని అధికారులు ప్రజాప్రతినిధులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు నవాబ్ పేట్ మండలానికి ఎంతో ప్రత్యేకత ఉంది. మైనింగ్ విషయంలో నవాబ్ పెట్ జిల్లాలోనే ప్రత్యేక స్థానం మండలం నుండి నిత్యం మైనింగ్ పేరిట కనిజ సంపద నిత్యం తరలిస్తూ కనీసం రోడ్లు వేయకుండా ఈ ప్రాంతానికి అన్యాయం చేస్తున్నారు నవాపేట్ మరో కొకపేట అని ఎంతో మంది ఎన్నో సందర్భాలలో చెప్పారు.. కానీ వాస్తవానికి నవాపేట్ వెళ్తే మాత్రం మరో కొకపేట మాట అంటుంచితే... మారు మూల గ్రామంలో కూడా ఇంత దరిద్రంగా ఉండవేమో రోడ్లు అన్నట్టుగా ఉంది పరిస్థితి. నవాపేట్ మండల కేంద్రంలోని ప్రధాన రహదారి అత్యంత ప్రమాదకరంగా తయారయ్యింది.ఆ గుంతలలో కనీసం కంకర వేసి పుడ్చినా ఎంతో మందిని ప్రమాదాల బారి నుండి కాపాడిన వారవుతారు. ఇప్పటికైనాపాలకులు,అధికారులు స్పందస్తే బాగుంటుంది. రోజు వెళ్లే అధికారులు వల్ల కార్యాలయాలకు ఈ దారిలోనే వెళ్తారు. మండల కార్యాలయానికి సమీపంలోనే ఈ గుంతలుండటం గమనార్హం ఇప్పటికైనా సంబంధాధికారులు రోడ్డు మరమ్మతల్లి చేసి మైనింగ్ లారీలను రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పలువురు ప్రజా ప్రతినిధులు కోరుతున్నారు









## వృద్ధాప్య పెన్షన్ దారులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానని అమలు చేయాలి

- 2016 నుంచి 4016 రూపాయలకు పెన్షన్ పెంచాలి
- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం. ఆంజనేయులు

**వీపనగండ్ల అక్టోబర్ 25 నవభూమి–** తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా వీపనగండ్ల మండలం, తూముకుంట గ్రామంలో వృద్ధులకు, వికలాంగులకు, చేనేత కార్మికులకు, కల్లు గీత కార్మికులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్ ను నెలకు 2016 నుంచి 4016 రూపాయలకు మరియు వికలాంగులకు 4016 నుంచి 6016కు పెంచి ఇవ్వాలని తూముకుంట గ్రామపంచాయతీ కార్యదర్శి కి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం. ఆంజనేయులు, సిఐటియు మండల నాయకులు బాలకృష్ణ చారి మరియు వృద్ధులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఎం. ఆంజనేయులు మాట్లాడుతూ,,, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి పేదలకు ఇచ్చిన వాగ్దానాలతో పాటుగా వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు, ఒంటరి మహిళలకు, చేనేత కార్మికులకు, కల్లు గీత కార్మికులకు మొదలగు వారికి ఇస్తున్న పెన్షన్ రూపాయలను నెలకు



2016 నుంచి 4016కు మరియు వికలాంగులకు 416 రూపాయల నుంచి 6016 రూపాయలకు ఇస్తానని వాగ్దానం చేసి అధికారంలోకి కాంగ్రెస్ పార్టీ, 11 నెలలు పూర్తవుతున్నా, నేటికి రాష్ట్ర పాలక ప్రభుత్వం పెన్షన్ రూపాయలను పెంచడం లేదు. ఇచ్చిన వాగ్దానం ప్రకారంగా పెన్షన్ డబ్బులను పెంచాలని డిమాండ్ చేస్తున్నాము. నిత్యవసర వస్తువుల ధరలను విపరీతంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోటీపడి పెంచుతున్నారు. అన్ని రకాల నిత్యవసర వస్తువుల ధరలు పెరుగుదలకు అనుగుణంగా తక్షణమే పెన్షన్ డబ్బులను పెంచాలని, లేనియెడల పెన్షన్ దారులను సమీకరించి పెద్ద ఎత్తున జిల్లా కేంద్రంలో ఆందోళన పోరాటాలు చేస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాగన్న, భారయ్య, బాలకిష్టమ్మా, దేవమ్మ, గోపాల్ రెడ్డి, చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మార్చాలలో ఘనంగా గ్యార్మి షరీఫ్ పండుగ



**కల్వకుర్తి, అక్టోబర్ 24,(నవభూమి న్యూస్ కల్వకుర్తి ప్రతినిధి):-** కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో గ్యార్మి షరీఫ్ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కుల మత లకు అతీతంగా గ్యార్మీ పండుగ జరుపుకోవడం సంతోషకరమైన విషయం అని గ్రామ పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు దేశం అల్వాల్ రెడ్డి, వట్టేపు కృష్ణయ్య, సునీత వెంకట్ రెడ్డి,జిల్లా మైనారిటీ సెల్ వైస్ చైర్మన్ నిజాముద్దీన్,రైతు సమన్వయ మాజీ అధ్యక్షుడు తలసాని కృష్ణారెడ్డి, మజీద్ కమిటీ అధ్యక్షుడు ఖజమైనోద్దీన్, తాజుద్దీన్, దస్తగిరి, నిజాంసర్కార్, జహంగీర్, ఖాదర్, షరీఫ్, మాజీ వార్డు సభ్యులు సుధాకర్ రెడ్డి, గౌసుద్దీన్, దున్న భాస్కర్, సిద్ధిఖీ, ఖాజా, ఆంజాద్ అలి, నామని రామకృష్ణ, రహీమ్, యాకూబ్, సలీం, భాస్కర్ రెడ్డి, అబ్జాల్, జహంగీర్, జామల్, మహబూబ్, అబ్దుల్లా పాల్గొన్నారు.

# చాకుంటలో పశువుల వైద్య శిబిరం



**చొప్పదండి, అక్టోబర్ 24 (నవభూమి):** చాకుంటలో క్రిబ్కో ఎరువుల కంపెనీ ఆధ్వర్యంలో గురువారం పశువుల వైద్య శిబిరం నిర్వహించారు. రైతులు అధిక మోతాదులో ఎరువులు వాడటం ద్వారా భూసారం దెబ్బతింటుందని అన్నారు. రైతులు తమ పొలాల్లోని మట్టి నమూనాలు సహకార సంఘం లో అందజేయాలని కోరారు. కార్యక్రమంలో చొప్పదండి విండో చైర్మన్ మల్లారెడ్డి, క్రిప్కో మేనేజర్ నాయుడు, విండో కార్యదర్శి తిరుపతి రెడ్డి, డైరెక్టర్ రాజిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం

**చొప్పదండి అక్టోబర్ 24 (నవభూమి):** మార్చి నెలలో జరగబోవు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం గురువారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పట్టభద్రులను స్వయంగా కలిసి ప్రజా ప్రభుత్వ పథకాలను, సిద్ధాంతాలను వివరించడంతో పాటు వారిని ఓటరు నమోదుగా చేయుట ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. ఓటరు నమోదుకు నవంబర్ 6వ తేదీ వరకు గడువు ఉన్నందున అందరినీ సమన్వయం చేసుకుంటూ మండలంలో అత్యధికంగా ఓటర్లను నమోదు చేయడంలో కీలక పాత్ర పోషించాలన్నారు. పార్టీ అధిష్టానం నిర్ణయించిన అభ్యర్థికి మద్దతు తెలపడంతో పాటు గెలుపు కోసం పాటు పడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చిలుముల స్వప్న, మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నిజానపురం చందు, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గుంటి శ్యామ్ స్వరూప, మండల కాంగ్రెస్ నేతలు మాజీ ఎంపీపీ కృష్ణ హరి, పెరుమాండ్ల గంగయ్య, మునిగాల సుధాకర్ గౌడ్ ,రాజేందర్ రెడ్డి, కడారి శంకర్, వైకుంఠపతి, కళ్యాణపు శ్రీనివాస్ ,ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు



# పేద ప్రజల రక్తం తాగుతున్న ప్రైవేటు హాస్పిటల్స్

- పుట్టగొడుగుల వెలుస్తున్న స్కానింగ్ సెంటర్లు
- స్కానింగ్ ల పేరిట రోగులను నిలువు దోపిడీ చేస్తున్న డాక్టర్లు
- ఒకరోగి ఆసుపత్రికి వెళ్లాలంటే కనీసం లక్ష రూపాయలు ఉండాల్సిందే
- ప్రభుత్వ ఆసుపత్రులలో డ్యూటీ చేస్తూ,వారి ప్రైవేట్ ఆస్పత్రులలో చికిత్సలు అందిస్తున్నారు
- స్కానింగ్ సెంటర్‌లతో డాక్టర్లు కుమ్మక్కు అవుతున్నారని ప్రజల్లో తీవ్ర విమర్శలు
- ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం అందించాల్సిన డాక్టర్లు వారి ప్రైవేట్ హాస్పటల్లో కి రిఫర్ చేస్తున్న వైనం




**కల్వకుర్తి,నాగర్ కర్నూల్,అక్టోబర్ 24,(నవభూమి న్యూస్ ప్రతినిధి):-** డాక్టర్ అంటే ఒక దేవుడి తో సమానం పేద ప్రజల జీవితాలతో ప్రైవేట్ హాస్పిటల్ లోని కొందరు డాక్టర్లు ఆటలాడుతున్నారు. కల్వకుర్తిలో ప్రైవేట్ ఆసుపత్రుల ఆగడాలకు అడ్డు అల్పు లేకుండా పోయిందనీ అని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ప్రైవేట్ హాస్పత్రిలోకి వెళితే పేషంట్ల జేబులకు చిల్లు పడటంతో పాటు వారు వేసే బిల్లులు చూస్తే గుండె జబ్బులు హార్ట్ ఎటాక్ వచ్చే విధంగా ఉంటాయి.హాస్పిటల్ లో చెల్లించే బిల్లుల కంటే బెడ్ చార్జీలే అధికంగా ఉన్నాయని ప్రైవేట్ హాస్పిటల్ లపై విమర్శలు వస్తున్నాయి. ప్రజలు. ప్రభుత్వ ఆసుపత్రులలో డాక్టర్లుగా కొనసాగుతూ ప్రజలకు వైద్యం అందించాల్సింది పోయి వారే పెద్ద పెద్ద కార్పొరేట్ స్థాయిలో ప్రైవేట్ ఆస్పత్రి నిర్మించుకొని వారి ఆస్పత్రిలకు రోగులను రిఫర్ చేసుకుంటున్నారు.పేషెంట్ హాస్పిటల్ కు పేషంట్ పోయే విధంగా ఏదో ఒక రకంగా భయభ్రాంతులకు గురిచేసి వారి డబ్బు సంపాదనే లక్ష్యంగా పనిచేస్తున్నారు.నెలకు ఒకసారి గర్భిణీ స్త్రీలు ఆసుపత్రిలో చూపించుకోవడానికి వెళు తుంటారు. అదే అదునుగా భావించిన డాక్టర్లు ప్రెగ్నెన్సీ స్కానింగ్ ల పేరిట ప్రతినెల గర్భిణీ స్త్రీల నుండి ముక్కు పిండి అధిక డబ్బులు వసూలు చేస్తున్నట్టు ప్రజల నుండి విమర్శలు వస్తున్నాయి. కనీసం ఒక గర్భిణీ స్త్రీ కి నెల ఖర్చు గతంలో వందలలో ఉండేది, ప్రస్తుత కాలంలో ఆ వందలు పోయి వేల దాకా వచ్చింది, ప్రతి నెల స్కానింగ్ పేరిట గర్భిణీ స్త్రీల నుండి 1000 రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నట్లు ప్రజలు ఆవేదన చెందుతున్నారు.ఇదే కాక లేనిపోని రోగాలను సృష్టించి రోగులను ఆసుపత్రికి వచ్చే వారిని భయభ్రాంతులకు గురిచేసి రిఫర్ పేరిట కమిషన్లకు కక్కుర్తి పడి హైదరాబాదులోని ఆసుపత్రికి తరలిస్తున్నారు.ఒక ఎమ్మారై స్కానింగ్ కి స్కానింగ్ సెంటర్ కి డాక్టర్లు చీటీ రాస్తారు.అనంతరం స్కానింగ్ చేసిన తర్వాత ఒక పేషెంట్ నుండి 5000 రూపాయల నుండి పైగా వసూలు చేస్తారు, అందులో 60% కమిషన్ డాక్టర్ కి ముట్ట చెప్తారని ప్రజల్లో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మామూలు రోగాలకు కూడా కార్పొరేట్ ఆసుపత్రులకు రిఫర్ చేస్తున్నారని ప్రజలు ఆవేదనవ్యక్తపరుస్తున్నారు. నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ హాస్పిటల్ లో ఎలాంటి నిబంధనలు పాటించకుండా అధిక ఫీజులు వసూలు చేస్తూ ప్రజల రక్తం తాగుతున్నారని నాగర్ కర్నూల్ జిల్లా ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రైవేట్ హాస్పిటల్ లో ఇష్టం వచ్చిన రీతిలో ఫీజులు వసూలు చేస్తూ వైద్యాన్ని వ్యాపార మయంగా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.కనీస వసతులు ఉండట్లేదని ఆసుపత్రులలో ప్రధాన సమస్యలపై వైద్య ఆరోగ్యశాఖ దృష్టి సాధించడం లేదన్నారు. డాక్టర్లు లేక, సిబ్బంది లేకపోయినా కేవలం డాక్టర్ సర్టిఫికెట్లు మాత్రమే చూపించి ప్రైవేట్ ఆసుపత్రిలో నిర్వహించేందుకు అనుమతులు పొందుతున్నారు.కనీస వసతులు లేని ఆసుపత్రుల్లో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఆర్ఎంపీలకు, పీఎంపీలకు,అంబులెన్స్ డ్రైవర్లకు కమిషన్ల ఎర చూపించి పేషెంట్లను రప్పించుకుంటూ ఇష్టం వచ్చిన రీతిలో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. ప్రైవేట్ ఆస్పత్రిలో ఏ పరీక్షకు ఎంత ఫీజు వసూలు చేయాలి ఏ శస్త్ర చికిత్సకు ఎంత డబ్బులు చెల్లించాలని బోర్డులను ప్రదర్శించాల్సి ఉంటుంది.కానీ ప్రైవేట్ హాస్పిటల్ లో వైద్య చికిత్స కోసం దేనికెంత చెల్లించాలని సూచించే బోర్డులు ఉండవు అసలు పెట్టరు.










పుట్టగొడుగుల వెళ్తున్న డయాగ్నస్టిక్స్, ఫిజియోథెరపీ, పాదాలజికల్ ల్యాబ్లు ఫీజుల విషయంలో కూడా అడ్డగోలుగా వ్యవహరిస్తున్నారన్నారు. వైద్య ఆరోగ్యశాఖ నిర్వహించిన తనిఖీల్లో ఈ విషయాలను గుర్తించి పట్టించుకోకపోవడం లేదన్నారు. కేవలం ఉన్నత అధికారుల నుంచి వచ్చిన ఆదేశాల మేరకే ఆ పరిధిలో మాత్రమే తనిఖీలు నిర్వహించి, తనిఖీలను కూడా అన్ని ఆసుపత్రుల్లో పూర్తి చేయకముందే నిలిపివేశారు.చాలా వరకు దొంగ చాటుగా ఈ వ్యవహారం నడిపిస్తున్న ప్రైవేట్ ఆస్పత్రులవారుఊపిరిపీల్చుకుంటున్నారు.అధికారు లు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేసి నిబంధనలు పాటించని హాస్పిటల్ లను సీజ్ చేయాలని జిల్లా వ్యాప్తంగా గర్భిణీ స్త్రీలు. వారి కుటుంబ సభ్యులు.ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. వైద్యశాఖ అధికారులు చొరవ తీసుకొని ఇట్టి దోపిడీని ఆపాలని ఈ విధంగా దోపిడీకి పాల్పడుతున్న హాస్పిటల్ లపై కఠిన చర్యలు తీసుకుని సీజ్ చేయాలని అధిక ఫీజులు ముక్కుపిండి వసూలు చేస్తున్న ఆసుపత్రులపై కూడా రహస్యంగా నిజ నిజాలు పరిశీలించి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ప్రవేట్ హాస్పిటల్ పై చర్యలు తీసుకోవాలని పేద ప్రజలకు ఉపశమనం కలిగించాలని నాగర్ కర్నూల్ జిల్లాప్రజలు అధికారులను వేడుకుంటున్నారు.

## వేములవాడ హుండీ లెక్కింపుకు సేవాసమితికి ఆహ్వానం



**చొప్పదండి అక్టోబర్ 24 (నవభూమి):** వేములవాడ శ్రీ రాజరాజేశ్వరి ఆలయ ఆహ్వానం మేరకు ఆ స్వామివారి సేవలో బాగంగా హుండి లెక్కింపు కార్యక్రమంలో సేవా సమితి ప్రధాన సభ్యురాలు దండె లావణ్య ఆద్వర్యంలో సాయి మహిళా సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు. సేవా అనంతరం సభ్యులకు ప్రత్యేక దర్శనం, ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పిట్టల పద్మావతి, మంద విజయ, కొత్తపెల్లి లక్ష్మణ్ బాబు, విజయలక్ష్మి, మంజుల, చింతల లత, భైరి విజయ, చిలుకనూరి లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు

## కాట్నపల్లిలో ఆయిల్ పామ్ శిక్షణ కార్యక్రమం



**చొప్పదండి అక్టోబర్ 24 (నవభూమి):** చొప్పదండి మండలం కాట్నపల్లి గ్రామంలో మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గురువారం ఆయిల్ పామ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఉద్యానవన అధికారి రోహిత్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు వల్ల రెండితల ఆదాయం వస్తుందన్నారు. అంతేకాకుండా వరి పంట తప్ప అన్ని అంతర పంటలు సాగు చేసోవచ్చని తెలిపారు. ఎరువులు, పురుగుల మందులు వాడకం తక్కువ ఉంటుందని, దీని వలన రైతు కు మంచి ఆదాయం వస్తుందన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వి. వంశీ కృష్ణ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, లోహియా కంపెనీ ప్రతినిధి భరత్ , ఫీల్డ్ ఆఫీసర్ వంశీ కృష్ణ ,రైతులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు

**రాయపర్తి 24 అక్టోబర్ (నవభూమి)** ఈరోజు రాయపర్తి మండలం,కోలన్ పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కాడబోయిన మల్లయ్య గారు,గత కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ మరణించగా,ఈరోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించినా మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రేడ్డి ,పాలకుర్తి సోమనాథ ఆలయ చైర్మన్ కృష్ణమాచార్యులు హమ్యా నాయక్ మాచర్ల ప్రభాకర్, రే%శీ%టలా గోవర్ధన్ ,రేడ్డి,మచ్చనీలయ్య,ఊళ్లే%శీ%గుల సర్సయ్య, నర్సింహామూర్తి,ఐరెడ్డి ఎల్లా రేడ్డి,చిర్ర మల్లయ్య, సుదర్శన్, రత్నాకర్ రెడ్డి అనిల్ మరియు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



### ఎల్‌హెచ్‌పిఎస్ నంగారాబేరి ప్రధాన కార్యదర్శిగా

# ఇస్లావత్ అభిరామ్ నాయక్ నియామకం

- జిల్లా వ్యాప్తంగా కుల సంఘాన్ని బలోపేతం చేయడానికి కృషి
- ఏజెన్సీ గ్రామాల్లో గిరిజనులను చైతన్య పరచడంలో ముఖ్యపాత్ర పోషిస్తా
- నా నియమకానికి సహకరించిన నాయకులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు
- జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఇస్లావత్ అభిరామ్ నాయక్





**బయ్యారం నవభూమి అక్టోబర్ 24 మహబూబాబాద్ జిల్లా-** లంబాడి హక్కుల పోరాట సమితి నంగారాబేరి ముఖ్య కార్యకర్తల సమావేశం బుధవారం నాడు హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎల్ హెచ్ పి ఎస్ నంగరభేరి రాష్ట్ర అధ్యక్షుడు మూడవత్ రాంబల్ నాయక్ హాజరైనారు. ఈ సమావేశ అనంతరం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్నీ జిల్లా అధ్యక్షులు మరియు ప్రధాన కార్యదర్శులు ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలో భాగంగా మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులుగా ఆంగోత్ చందూలాల్ నాయక్ ను మరియు జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఇస్లావత్ అభిరామ్ నాయక్ ని నియమించారు. ఈ సందర్భంగా నూతన జిల్లా ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ అభిరాం నాయక్ మాట్లాడుతూ తన మీద ఉన్న నమ్మకంతో ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పదవి బాధ్యతలు ఇచ్చినందుకు వారి నమ్మకాన్ని వమ్ము చేయనని, జిల్లా వ్యాప్తంగా కుల సంఘాన్ని బలోపేతం చేయడానికి కృషి చేస్తానని, ఏజెన్సీ గ్రామాల్లో ఉన్న గిరిజన బిడ్డలని చైతన్య పరచడంలో ముఖ్యపాత్ర పోషిస్తానని తెలిపారు. అలాగే తన నియమకానికి సహకరించిన ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు కొట్య నాయక్ కి , గుగులోత్ హరినాయక్ కి , వెంకట్ నాయక్ కి , సీనియర్ నాయకులు బనోత్ రాము నాయక్ కి, బోడ లక్ష్మణ్ కి, లంబాడి హక్కుల పోరాట సమితి ముఖ్య నాయకులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

### వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన

# నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిట సునీత లక్ష్మారెడ్డి





**కౌడిపల్లి (నవభూమి) :-** రైతులు పండించిన ధాన్యాన్ని ఎలాంటి నియమ నిబంధన లేకుండా కొనుగోలు చేయాలని నర్సాపూర్ శాసనసభ్యులు సునీత లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు గురువారం నాడు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో కౌడిపల్లి మండల పరిధిలోని వెంకట్రావుపేట్, రైలాపూర్ తాండ, సల్బత్పూర్ గ్రామ పంచాయతీ ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వారి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వరి కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు వర్షాలు పడే ప్రభావం ఉన్నందున ధాన్యాన్ని రైసు మిల్లకు తరలించేందుకు ఆలస్యం చేయకూడదని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఏ గ్రేట్ 2300 బి గ్రేడ్ 2320 రూపాయలు చెల్లించి డబ్బులను రైతు ల అకౌంట్లో త్వరగా వచ్చే విధంగా చూడాలని సన్న రకం దొడ్డు రకం ధాన్యానికి ఎటువంటి షరతులు లేకుండా క్వింటాలకు అదనంగా 500 రూపాయలు బోనస్ ఇవ్వాలని తప్పనిసరిగా ఇవ్వాలని సన్నధాన్యానికి ఇచ్చే 500 బోనస్కు కొలతల పేరుతో రైతులను అయోమయానికి గురి చేయవద్దని మునిపెన్నడు లేని విధంగా షరతులు పేరుతో రైతులను ఇబ్బంది పెట్టవద్దని ప్రభుత్వాన్ని విమర్శించారు ఈ కార్యక్రమంలో, బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు సారా రామా గౌడ్, యువ అధ్యక్షులు పూల నవీన్ కుమార్ ఎంపీటీసీల పురం అధ్యక్షుడు గుంజరి ప్రవీణ్ కుమార్, ఎంపీపీ రాజు నాయక్, దుర్గా రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ నాయకులు అమర్ సింగ్, మనోహర్ రెడ్డి, మాజీ సర్పంచులు అల్మైపేట ఎల్లం సంజీవులు మాజీ ఉపసర్పంచ్ మాణిక్ రెడ్డి సోషల్ మీడియా కోఆర్డినేటర్ సార ప్రతాప్ గౌడ్, అధికారులు ఏపీఎం సంగమేశ్వర్ ఎంపీడీవో శ్రీనివాస్, టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలుగా ఎన్నికైన ఆర్ లక్ష్మి

**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 24: (నవభూమి ప్రతినిధి)** అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) తెలంగాణ రాష్ట్ర నాలుగవ మహాసభలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం టౌన్ లో జరిగిన మహాసభలలో కుత్బుల్లాపూర్ మండలం షాపూర్ నగర్ లోని సంజయ్ గాంధీ నగర్ కు సంబంధించిన. ఆర్ లక్ష్మీ ఐద్వా తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యురాలుగా తిరిగి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా లక్ష్మీ మాట్లాడుతూ తన పై నమ్మకంతో రాష్ట్ర కమిటీ లోకి తీసుకున్న రాష్ట్ర కమిటీ నాయకత్వానికి, నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. రానున్న కాలంలో మహిళా సంఘం బలోపేతానికి కృషి చేస్తూ, మహిళ యొక్క సమస్యలపై నిరంతరం ప్రభుత్వంపై కొట్లాడి, మహిళా సమస్యలు పరిష్కారం చేయడం కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు అదేవిధంగా దేశంలో రాష్ట్రంలో జరుగుతున్న ప్రజా వ్యతిరేక విధానాల పైన పోరాటాల నిర్వహిస్తానని ప్రభుత్వాలు ఇచ్చిన వాగ్దానాల అమలు కోసం పోరాటాల నిర్వహిస్తానని తెలిపారు దేశంలో రాష్ట్రంలో మహిళలపై చిన్నారులపై జరుగుతున్న దాడులకు అరాచకాలకు వ్యతిరేకంగా మహిళలందరూ ఉద్యమాలలో పాల్గొనాలని తెలిపారు మహిళలు అన్ని రంగాలలో ముందుకు వెళ్లే విధంగా ప్రభుత్వాలు ప్రోత్సహించాలని కోరారు.

## మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన నాయకులు



**రాయపర్తి అక్టోబర్ 24 (నవభూమి ):** నేడు రాయపర్తి మండలం, జెతురా%శీ% తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కీ,,శే,, గుగులోత్ చందు నాయక్ గారు గత కొద్ది రోజులుగా ఆనారోగ్యంతో బాధపడుతు మరణించగా వారి పార్థివదేహానికి స్థానిక పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు హనుమా%శీ%డ్ల యశశ్విని ఝాన్సీ రెడ్డి గారి ఆదేశాల మేరకు పూలమాలలు వేసి, నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించినా బ్లాక్ అధ్యక్షులు హమ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రేడ్డి,మాచర్ల ప్రభాకర్, రే%శీ%టలా గోవర్ధన్ రేడ్డి,రత్నాకర్ రెడ్డి,మచ్చ నీలయ్య,కొతి వీరన్న,మచ్చ రమేష్,గారే బిక్షపతి,గుగులోత్ విజయ్ నాయక్,ఊళ్లే%శీ%గుల సర్సయ్య,వీరు నాయక్, నర్సింహా మూర్తి,ఐరెడ్డి ఎల్లా రేడ్డి,చిర్ర మల్లయ్య,యాకుబ్, మరియు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ మహిళా సమాఖ్య అధ్యక్షురాలుగా ఎత్తం చిట్టెమ్మ





**వీపనగండ్ల అక్టోబర్ 25 నవభూమి-** వీపనగండ్ల గ్రామం మహిళా సమైక్య అధ్యక్షురాలుగా ఎత్తం చిట్టెమ్మ ను గురువారం మహిళా సమైక్య భవనంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గతంలో మహిళా సమైక్య గ్రామ అధ్యక్షురాలుగా పనిచేసిన లలితమ్మ పై పలు ఆరోపణలు రావడం సంఘాలకు చెడ్డ పేరు వస్తుందని అలాగే అధికారులతో దురుసుగా ప్రవర్తించడం వంటి ఆరోపణలు రావడంతో సంఘ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేసి లలితమ్మను తొలగించారు.అనంతరం సంఘ సభ్యులైన ఎత్తం చిట్టెమ్మ ను నూతన అధ్యక్షురాలుగా, కార్యదర్శిగా అలివేల, కోశాధికారిగా ఎల్లమ్మ, ఉపాధ్యక్షురాలుగా చెన్నమ్మ, సలహాదారుగా లత లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మహిళా సమైక్య సిసి వీరయ్య బుక్ కీపర్ ఎల్లయ్య,తెలిపారు.

## మాలల మహా పాదయాత్ర కరపత్ర ఆవిష్కరణ

**టేకులపల్లి అక్టోబర్ 24 నవభూమి ప్రతినిధి :** ఎస్సీ వర్గీకరణను వ్యతిరేఖిస్తు ఈనెల 25న జాతీయ మాల మాహనాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న పాదయాత్రను విజయవంతం చేయలని టేకులపల్లి మండల మాల మహానాడు అధ్యక్షులు కర్లపూడి సుందర్ పాల్ కోరా. ఈ పాదయాత్ర ఈనెల 25న భద్రాచలంలో ప్రారంభమై 27న టేకులపల్లి మండలం సులానగర్ లో ప్రవేశిస్తుంది. మండలంలో ఉన్న ప్రతి గ్రామం నుండి మాలలు ఈ పాదయాత్రలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమలో మాజీ ఎంపీటీసీ ఉండేటి ప్రసాద్, మాజీ ఉపసర్పంచ్ ఉండేటి బసవయ్య , దేవరాజు, తోడేటి యాకోబు, కొట్టే సురేష్, కుమ్మరి కిరణ్, బల్లెం ప్రకాశం, కాలే ప్రసాద్, రాసమళ్ళ నరసయ్య,, పాల్గొన్నారు

# యుద్ధ ప్రాతిపదికన అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

- రబి సాగుకు సాగునీరు అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలి
- తండాలకు లింకు రోడ్ల నిర్మాణానికి ప్రతి పాదనలు సిద్ధం చేయాలి
- ప్రభుత్వ భూములను అధికారులు గుర్తించాలి.
- నియోజకవర్గ స్థాయి అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష
- పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి



**జనగామ నవభూమి ప్రతినిధి అక్టోబర్24:** జిల్లాలోని పాలకుర్తి నియోజకవర్గంలో అభి వృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే మామిడాల.యశస్విని రెడ్డి ఆదే శించారు.గురువారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపుకార్యాలయంలో పంచాయ తీరాజ్, ఇరిగేషన్, రెవిన్యూ, ఐటీడీఏ శాఖల అధికారులతో ఎమ్మెల్యేసమీక్షించారు.ఈసం దర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామపం చాయతీబోనాలనిర్మాణాలు, గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్యం అందుబాటులో ఉండేవిధంగా ఉండాలన్నారు. సబ్సెంటర్లభవన లింకురోడ్లు సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. మండలాల వారీగా నిర్వహించిన సమీక్ష సమావేశంలో అభివృద్ధిపనులపట్ల నిర్లక్ష్యంవహిస్తేచర్యలు తప్పవని హెచ్చరించారు. నియోజకవర్గ అభి వృద్ధిలో రాజీపడేదిలేదన్నారు. నిబంధనలకు అనుగుణంగా పనులన్నింటిని వెంటనే పూర్తి చేయాలని, పెండింగ్ పనులు పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.నియోజక వర్గంలోఅభివృద్ధి కుంటూపడొద్దని అధికారు లకు సూచించారు. పెండింగ్ పనులు పూర్తి చేయని కాంట్రాక్టర్లను పనులు చేసే విధంగా ఒత్తిడితీసుకురావాలన్నారు.రైతులు రబీలో సాగు చేసే పంటలు ఎండిపోకుండా చర్యలు చేపట్టాలని సాగునీరుఅందించేందుకు ప్రణా ళికను సిద్ధంచేయాలనిసూచించారు. సాగు నీర%శీ%దక గత ఏడాది పంటలు ఎండిపోయా యని వాటిని అధిగమించేందుకు అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన ఆదేశించారు. 4ఎల్ కెనాల్ పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.రైతులునీటినివృధాచేయకుండా జాగ్రత్త తీసుకునే విధంగా రైతులకు అవ గాహనకల్పించాలన్నారు.పాలకుర్తి,చెన్నూర్ రిజర్వాయర్పనులు పూర్తిచేసేవిధంగాప్రత్యేక దృష్టి పెట్టాలనిసూచించారు .భూములు కోల్పోవుచున్న రైతులకు సకాలంలో పరి హారం అందేవిధంగా చూడాలన్నారు. కాలువల మరమ్మత్తుపై ప్రణాళికసిద్ధం చేయాలన్నారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ భూములను గుర్తించేందుకు రెవెన్యూశాఖ అధికారులు ప్రత్యేకదృష్టి పెట్టాలని ఆదేశించారు. ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్న వారి వివరా లనుసేకరించాలనిసూచించారు. కాలయాపన పేరుతో రిజిస్ట్రేషన్లపై నిర్లక్ష్యంచేయరాదని తెలిపారు.ప్రభుత్వ భూముల ఆక్రమణను గుర్తించిహద్దులుఏర్పాటుచేయాలని, ప్రభుత్వ భూములను కాపాడే విధంగా ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. తండాలకు లింకు రోడ్డుసౌకర్యం కల్పించాలని సదుద్దేశంతో పాలకుర్తి నియోజకవర్గానికి 16 కోట్ల నిధులు మంజూరు చేశామని తెలిపారు. రోడ్డుసౌక ర్యం లేనితండాలకు రోడ్డుసౌకర్యం కల్పించే విధంగా ప్రతిపాదనల ను తయారుచేయాలని ఐటిడిఏ అధికారులను సూచించారు. నియోజకవర్గ అభివృద్ధిలో అధికారులు ప్రత్యేకదృష్టి పెట్టాలని,ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దాల నిసూచించారు. ఈకార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ ఈఈలు రమేష్ బాబు, ప్రవీణ్, డిఈలుశ్రీకాంత్శర్మ, సునీల్, పూర్ణచందర్, పంచాయతీరాజ్ శాఖ డీఈ రామలింగా చారి, పాలకుర్తి తహసిల్దార్ శ్రీనివాస్, ఐటీ డీఏ ఏఈ పుల్లయ్య, బ్లాక్కాంగ్రెస్అధ్యక్షులు రాపాకసత్యనారాయణ, పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు గిరగాని కుమారస్వామి గౌడ్, ధరావత్ సురేష్ నాయక్, నల్ల శ్రీరాములుతో పాటు ఆయాశాఖల ఏఈలు పాల్గొన్నారు

# బోరు, మోటార్ అందజేత

### బిజెపి రాష్ట్ర నాయకులు వాల్దస్ మల్లేష్ గౌడ్

**నర్సాపూర్ నవభూమి:** కొల్చారం మండలంలోని వరిగుంతము గ్రామంలో బిజెపి రాష్ట్ర నాయకులు వాల్దస్ మల్లేష్ గౌడ్ తన సొంత డబ్బులతో వరిగుంతం గ్రామ ఎస్సీ కాలని తాగు నీటి సమస్యతో బాధపడుతున్నారని 48,000/ వేల రూపాయలతో బోర్,మోటర్ ను గురువారం ఎస్సీ కాలని వారికి అందజేయడం జరిగింది, నీటి సమస్య ఉందని చెప్పగానే 80,000/ వేల రూపాయలతో బోర్ వేయించిన రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు రఘువీర రెడ్డి ,48,000/ వేల రూపాయలతో బోర్, మోటర్ అందచేసిన రాష్ట్ర బిజెపి నాయకులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ లకు దాతృత్వానికి కృతజ్ఞతలు తెలియచేయడం జరిగింది, అధికారం పదవులు లేకున్నా అనేక సేవ కార్యక్రమాలు చేస్తున్న వీరి ఇద్దరినీ మండల ప్రజలను అభినందించడం వారి యొక్క సేవ నిదర్శనం అని అన్నారు,. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షులు పాతూరి దయాకర్ గౌడ్,మండల ప్రధాన కార్యదర్శి గుండు నాని,



ఉపాధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్, గ్రామ పెద్దలు శ్రీధర్ గౌడ్ బీజేపీ నాయకులు కృష్ణగౌడ్,అరుణ్ గౌడ్,సంగమేశ్వర, కుర్మ మనయ్య,బ్యాగారి ప్రేమయ్య, నీరుడి రత్నం,తదితరులు పాల్గొన్నారు. %-

## నేడు పాలకుర్తి ఎమ్మెల్యే చేతుల మీదుగా

# ఐకెపి కొనుగోలు కేంద్రాల ప్రారంభం

- బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రాపాక సత్యనారాయణ

**జనగామ నవభూమి ప్రతినిధి అక్టోబర్24:** జిల్లాలోని పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల. యశస్విని రెడ్డి చేతుల మీదుగా నేడుశు క్రవారంమండలంలోనిముత్తారం,తీగారం,లక్ష్మినారాయణపురం గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహించే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ముఖ్య.అతిథులుగా పాల్గొని ప్రారంభిస్తారని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపాక.సత్యనారాయణ తెలి పారు.అనంతరం పాలకుర్తిఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోసీఎం రిలీఫ్ఫండ్ చెక్కులను పంపిణీ చేస్తారని తెలిపారు.మధ్యాహ్నం 2:00 నుండి సాయత్రం5:00గంటల వరకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అందుబాటులో ఉంటారనితెలిపారు. ఈసందర్భంగా, కాంగ్రెస్ పార్టీజిల్లా మండల,అనుబంధ సంఘాల నాయకులు,మహిళా,యూత్ నాయ





కులు, సోషల్మీడియా కో ఆర్డినేటర్లు, గ్రామ నాయ కులు,ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు అందరూ నిర్ణీత సమయానికి హాజరై కార్య క్రమాన్ని విజయవంతం చేయ గలరనిసత్యనారాయణ కోరుతున్నారు. ఆయనతో పాటు పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు గిరగాని.కుమార స్వామి గౌడ్ పాల్గొన్నారు

# గున్న భీమయ్య యాదవ్‌ను పరామర్శించిన మాజీ మంత్రి శంకర్ రావు



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** ఎలికట్ట గ్రామానికి చెందిన గున్న భీమయ్య యాదవ్ పెద్ద కుమారుడు కాంగ్రెస్ పార్టీ నాయకుడు గున్న మల్లేష్ యాదవ్ ఆకస్మిక మృతి పట్ల మాజీ మంత్రి శంకర్ రావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ రోజు ఎలికట్ట గ్రామంలోని వారి స్వగృహంలో తండ్రి గున్న భీమయ్య యాదవ్ ను మాజీ మంత్రి వర్యులు శంకర్ రావు పరామర్శించారు. వారి కుమారుడి మృతికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు షాద్ నగర్ ప్రముఖ న్యాయవాధి మోముల బసప్ప, జాంగారి రవి, అన్నారం యాదగిరి, సురేష్ ,మూర్తి తదితరులు గున్న బీమయ్యను పరామర్శించారు.

## మొగిలిగిద్దకు వచ్చిన చండీ ఉపాసకులు ఎన్టీవీ కోటి దీపోత్సవం ప్రధాన అర్చకులు రేపల్లి రాజేష్ శర్మ



**షాద్ నగర్ నవభూమి ప్రతినిధి :** మొగిలిగిద్ద గ్రామంలోని స్వగృహంకు వచ్చిన చండీ ఉపాసకులు శ్రీశ్రీశ్రీ పల్లి రేపల్లి రాజు శర్మ గారు మా ఇంటికి వచ్చిన సందర్భంగా ఘనంగా సన్మానించడం జరిగింది. ఆ తర్వాత స్వామివారిచే ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో మన గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు నిధులు, మంజూరు చేయాలని మంత్రులకు వినతి పత్రం

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేష్ గౌడ్

**నర్సాపూర్ నవభూమి:** మండలంలోని పలు గ్రామాలకు అభివృద్ధి పనుల నిమిత్తం నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ ,కొండ సురేఖ లకు కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగులగారి మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో గురువారం మండలం మీదుగా మెదక్ వెళ్తున్న తరుణంలో వారికి ఘన స్వాగతం పలికి అభివృద్ధి పనులకు సంబంధించిన వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేందర్ రెడ్డి రామ్ రెడ్డి మండల గౌడ సంఘం అధ్యక్షులు నాయిని వెంకట్ గౌడ్ దేవన్నగారి శేఖర్ మహేశ్వర్ రెడ్డి చింతల బాలరాజ్ శ్రీశైలం మరెల్లి అనిల్ ఆగం గౌడ్ బద్యానాయక్ నెల్లి రాజు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# శాసన మండలిలో గొంతుకవుతా

# 10 లక్షల ఇన్సూరెన్స్, హెల్త్ కార్డులు

- రిటైర్డ్ ఉద్యోగులకు తక్షణమే బెనిఫిట్స్, రియంబర్స్మెంట్ నిధుల విడుదల కోసం కృషి
- ఉద్యోగం,నిరుద్యోగ భృతి
- స్వయం ఉపాధి,స్కిల్ డెవలప్ మెంట్ కేంద్రాలు తదితర హామీల ప్రచారంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు

**జన్నారం,నవభూమి:-** కరీంనగర్, మెదక్, నిజాంబాద్,ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు విస్తృత ప్రచారం చేస్తున్నారు. పలు కళాశాల విద్యార్థిని విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కళాశాల యాజమాన్యలతో మర్యాద పూర్వకంగా కలిసి మద్దతు తెలపాలని కోరుతున్నారు. ఎం ఎల్సీ ప్రచారంలో



ప్రైవేట్ టీచర్ల సంక్షేమం కోసం పాటుపడతానని అన్నారు. 10లక్షల ఇన్సూరెన్స్, హెల్త్ కార్డు, రిటైర్డ్ ఉద్యోగులకు బెనిఫిట్స్, విద్యార్థులకు ఉద్యాగాలు, నిరుద్యోగ భృతి, ఫీజు రియాంబర్సుమెంట్ నిధుల విడుదల కోసం కృషి చేస్తానని తెలుపుతున్నారు. ఎం ఎల్సి గా గెలిపించి శాసనమండలికి పంపిస్తే ఒక గొంతుకగా కొట్లాడుతానని కోరుతున్నారు. అర్హులైన వారందరూ ఉపాధ్యాయులు, నిరుద్యోగులు నవంబర్ ఆరులోగా ఎమ్మెల్సీ ఓటర్గా పేరు నమోదు చేసుకోవాలని కోరారు. 30 సంవత్సరాలుగా విద్య వ్యాప్తి కోసం ఎంతో కృషి చేస్తున్నానని ప్రైవేట్ విద్యాసంస్థలు నిరుద్యోగ యువకుల భవిష్యత్తు కోసం కృషి చేస్తానని తనను ఆదరించాలని కోరారు.

# నిందా ఆరోపణలతో సామాజిక సేవను ఆపలేరు

- ఎమ్మెస్సార్ యువ సేన అధ్యక్షుడు మన్నె సాయి చరణ్






**నర్సాపూర్ నవభూమి:** నాపై అనవసరంగా అసత్య ఆరోపణలు, దుష్ప్రచారం చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదు ఎమ్మెస్సార్ యువసేన అధ్యక్షుడు మన్నె సాయి చరణ్ తెలిపారు.నాకు మన రాష్ట్రం తో పాటు ఇతర రాష్ట్రంలో వ్యాపారాలు ఉన్నాయి.భాజాప్త ప్రభుత్వనికి ఆస్తి పన్ను చెలిస్తున్న.నన్ను వ్యక్తిగత0గా ఎదురు కో లేక న పై , నేను చేస్తున్న సేవ కార్యక్రమల పై నిందా ఆరోపణలు చేస్తున్నారని, అలాంటి వారిని వదిలి పెట్టె ప్రసక్తేలేదని న్యాయ పరంగా ఎదురుకుంటానని ఎమ్మెస్సార్ యువ సేన అధ్యక్షుడు మన్నే సాయి చరణ్ అన్నారు.గురువారం నాడు తనపై అసత్య తప్పుడు ఆరోపణల తో ఓ ఛానల్ , మరియు ఓ పత్రిక లో ప్రసారం కథనం పై కొల్చారం పోలీస్ స్టేషన్ లో ఎస్సై మహమ్మద్ గౌస్ కు ఫిర్యాదు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సాయి చరణ్ మాట్లాడుతూ సేవ కార్యక్రమాలు చేస్తే..ఇలా దుష్ప్రచారం చేయడం ఏంటని ప్రశ్నించారు. అందరి దగ్గర డబ్బులు ఉన్నాయి కానీ ఎవరు సేవ కార్యక్రమలు చెయ్యరు. చేసే వల్ల పై తప్పుడు ఆరోపణలు చేయడం ఏమిటని అన్నారు.పూర్తి ఆధారాల తో వచ్చాను, మీ దగ్గర ఏ ఆధారాల తో న పై తప్పుడు కథనాలు ప్రసారం చేశారు చూపాలని డిమాండు చేశారు. నేను ప్రభుత్వానికి మూడు సంవత్సరాలుగా ప్రతి సంవత్సరానికి ప్రభుత్వానికి 5 లక్షల 80 వేల రూపాయలు ఆస్తి పన్ను చెల్లిస్తున్నానని అన్నారు నేను దుర్గమ్మ భక్తుడనని దుర్గామాత దేవీ నవరాత్రి ఉత్సవాలలో కొన్ని గ్రామాలలో దుర్గామాత ఉత్సవాలకు విరాళాలు చెల్లించినానని కొందరు కావాలని నాపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని వెల్లడించారు నేను ఎలాంటి సైబర్ నేరాలకు పాల్పడలేదని అలాంటివి ఉంటే ప్రభుత్వపరంగా పోలీస్ శాఖ చూసుకుంటుందని ఇలాంటి అసత్య ఆరోపణలు చేస్తున్న వారి వెనుక ఏ రాజకీయ కుట్రలు ఉన్నాయో లేదా కావాలని బ్లాక్ మెయిల్ చేస్తున్నారో అర్థం కావడం లేదని అన్నారు. వారం రోజుల క్రితం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నాకు టెండర్ లో రెండు వైన్స్ లు వచ్చిన సంగతి మీకు అందరికీ తెలుసు కదా అని వెల్లడించారు తన పై తప్పుడు కథనాలు ప్రసారం చేసిన ఛానల్ ,పత్రిక, పై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసి నట్లు తెలిపారు..

# యూనియన్‌పై నిందలు వేస్తే ఊరుకొనేది లేదు- సీఐటీయూ

**(రామకృష్ణాపూర్ అక్టోబరు 24 నవభూమి)** సింగరేణి స్థలం కబ్జా ప్రస్తావనలో యూనియన్ పై నిందలు వేస్తే ఊరుకొనేది లేదని సీఐటీయూ నాయకులు హెచ్చరించారు. గురువారం స్థానిక వార్డు లో ఏర్పాటు చేసిన సమావేశంలో మందమర్రి బ్రాంచ్ అధ్యక్షులు ఎస్ వెంకటస్వామి మాట్లాడారు. స్థానిక 22వ వార్డులో డిఎంఎఫ్ టి నిధులతో రోడ్డు వేస్తే ఒక యూనియన్ అడ్డుకుంటుందని ప్రచారం చేస్తున్న స్థానిక కౌన్సిలర్ భర్త పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించారు. గతంలోనూ ఆ యూనియన్ ఆఫీసు ఖాళీ జాగాలో కబ్జా కొరకు ప్రయత్నం చేశాడని యాజమాన్యం అనుమతి లేకుండా చెట్లను కొట్టివేయడం సరికాదు అన్నందుకు యూనియన్ పై నిందలు వేస్తూ అక్కడి స్థానికులను తనకు అనుగుణంగా రెచ్చగొడుతూ మాట్లాడిస్తూ ప్రచారం చేసే విధానాలు సరైనవి కాదని మండిపడ్డారు. యూనియన్ గా అడ్డుకుంటే దేనికైనా సిద్ధంగా ఉంటామని, నిరూపించకపోతే తాను దేనికి సిద్ధంగా ఉంటారో ప్రజలకు తెలపాలని డిమాండ్ చేశారు. కౌన్సిలర్ భర్తగా తాను పర్యవేక్షిస్తూ వార్డులో ఉన్న సమస్యలపై ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి



పరిష్కరించడంలో శ్రద్ధ చూపాలని, అవసరమైతే ఈ సమస్యను ప్రజాప్రతినిధుల ఎదుట మాట్లాడడానికి సైతం సిద్ధంగా ఉన్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు వడ్లకొండ ఐలయ్య, ఆలవాల సంజీవ్, వెంకటేష్, శ్రీధర్,దొండ నవీన్ స్థానిక ప్రజలు ఉన్నారు.

## నర్సరీలను పరిశీలించిన ఎంపీడీవో





**మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 24 ( నవభూమి):** భీమారం మండల కేంద్రంలోని దాంపూర్, ధర్మారం, నర్సింగాపూర్, బూరుగుపల్లి, కాజేపల్లి గ్రామపంచాయతీల నర్సరీలను ఎంపీడీవో మధుసూదన్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీలలో నర్సరీలను సందర్శించి మట్టిని సంచులలో త్వరగతిన నింపాలని, హారితహారానికి లక్ష్యంగా మొక్కలు ఉండాలని మొక్కల సంరక్షణ సక్రమంగా నిర్వహించాలని ఎంపీడీవో మధుసూదన్ పంచాయతీ కార్యదర్శులకు మరియు ఫీల్డ్ అసిస్టెంట్లకు తగు సూచనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీఓ సతీష్ రెడ్డి, ఏపీఓ జీనత్, ఈసీ శ్రీనివాస్ రెడ్డిలు పాల్గొన్నారు.

## కల్వకుర్తి పట్టణంలో 18వ వార్డులో 20 లక్షలతో అభివృద్ధి పనులు





**కల్వకుర్తి, అక్టోబర్ 24,(నవభూమి న్యూస్ కల్వకుర్తి ప్రతినిధి):-** నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని 18 వ వార్డు లో కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి నిధుల నుండి రూ. 20 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్,కౌన్సిలర్ చందన శ్రీధర్ రెడ్డి పనులను పరిశీలించారు.పనులను నాణ్యతగా చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శానవాజ్ ఖాన్, నాయకులు వర్కల భాస్కర్ రెడ్డి, రమాకాంత్ రెడ్డి, రాం పర్వతాలు, జమ్ముల శ్రీకాంత్, మున్సిపల్ అధికారులుతదితరులు పాల్గొన్నారు

## మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడను కలిసి పలు వినతి పత్రాలు,ఆహ్వాన పత్రాలు అందజేత

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 24:**(నవభూమి ప్రతినిధి) కుత్బుల్లాపూర్ , అక్ట భారీ అభివృద్ధి లక్ష్యంగా తాను పనిచేస్తానని, కాలనీలలో బస్తీలలో నెలకొన్న సమస్యలపై అధికారులతో మాట్లాడి సత్వర చర్యలు తీసుకుంటామని, రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ప్రత్యేక నిధులు తీసుకొచ్చి కాలనీలు బస్తీల అభివృద్ధికి తోడ్పడతానని కూన శ్రీశైలం గౌడ్ ,హామీ ఇచ్చారు.

# ప్రభుత్వ ఐటిఐ ఆలేరులో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌లో ప్రవేశాలు

- ఆలేరు,భువనగిరి,జనగామజిల్లాల ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్ కన్వీనర్, బి.హరికృష్ణ



**నవభూమి జనగామ ప్రతినిధి అక్టోబర్(24)** ప్రభుత్వ ఐటిఐ పారిశ్రామిక శిక్షణ సంస్థ ఆలేరు7వ విడత వాక్-ఇన్-అడ్మిషన్లకు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లలో కలిగి ఉన్న సీట్లను కేటాయించ బడని అభ్యర్థులకొరకు అడ్మిషన్స్ప్రారంభించబడినవని,ఆలేరు,భువనగిరి జనగామజిల్లాల ప్రభుత్వఐటిఐ ప్రిన్స్ పాల్ కన్వీనర్ హరికృష్ణ తెలిపారు.ఈ సందర్భ%శీ%గా,ఆయన మాట్లాడుతూ,ఆసక్తి కల్గిన అభ్యర్థులు ఆన్లైన్ దరఖాస్తులతో ఈనెల 30వ తేదిలోపున హెచ్ టిటీటీపీ//ఐటిఐ.తెలంగాణ.గౌట్.ఇన్ వెబ్ సైట్లో వివరాలనునమోదుచేసుకోగలరనితెలిపారు.నమోదు చేసుకున్న అభ్యర్థులుతప్పనిసరిగా అప్లికేషన్ ప్రింటెడ్ కాపీతోపాటుఅన్ని ఒరిజి నల్ సర్టిఫికెట్స్తో భౌతికంగాఆసక్తికల్గినవారు ప్రభుత్వఐటిఐ %ళి% పారిశ్రామిక శిక్షణ సంస్థ%ఠి% ఆలేరులో వాక్ ఇన్అడ్మిషన్స్ కు హాజరుకావాలన్నారు.క్రమసంఖ్య కోర్సుల వివరాల సీట్ల స%శీ%ఖ్య కోర్సుయొక్క వ్యవది అర్హత పూర్తి వివరాలను తెలిపారు(1)మాన్యుఫ్యాక్చరింగ్ ప్రాసెస్కంట్రోల్ అండ్ ఆటోమేషన్ 40 సీట్స్ 1 సంవత్సరంపాటు 10 వతరగతి (2) ఇండస్ట్రియల్ రోబోటిక్,డిజిటల్ మాన్యుఫ్యాక్చరింగ్ టెక్నీషియన్ 40 సీట్స్ 1 సంవత్సరంపాటు 10 వతరగతి, (3)ఆర్టిసన్ యూసింగ్అడ్వాన్సడ్ టూల్,20సీట్స్ 1 సంవత్సరంపాటు 10వ తరగతి(4)బేసిక్ డిజైనర్ అండ్ వర్చ్యువల్ వెరి ఫియర్ %ళి%మెకానికల్%ఠి% 24 సీట్స్,2సంవత్సరా లపాటు 10 వతరగతి (5) అడ్వాన్సడ్ సి.న్.సి మెషినింగ్ టెక్నీషియన్ 24 సీట్స2సంవత్సరా లపాటు 10 వతరగతి (6) మెకానిక్ ఎలక్ట్రికల్ వెహికిల్24 సీట్స్ 2 సంవత్సరాలు 10 వతర గతి ఉత్తీర్ణులై ఉండాలని,ఇతర వివరాలకు బి హరిక్రిష్ణ ప్రిన్సిపాల్ ఫోన్9866843920 ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటలవరకు సంప్రదించగలరని

# తెలంగాణలో ఉన్న ప్రతి పౌరునికి నాణ్యమైన వైద్యం

- పౌరుల భవిష్యత్తు వైద్య విద్యార్థుల చేతులోనే
- 90 శాతం వైద్యం స్థానికంగా జరగాలి నగరాలకు వెళ్లొద్దు
- త్వరలో మెడికల్ కళాశాలకు భూమి పూజ
- వచ్చే విద్యా సంవత్సరం వరకు నర్సింగ్, పారామెడికల్ కళాశాలలు
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ




**మెదక్ ప్రతినిధి నవభూమి:** తెలంగాణ రాష్టంలో ప్రతి పౌరునికి నాణ్యమైన వైద్యం అందించేలా ప్రభుత్వం కృషి చేస్తుందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు.

గురువారం మెదక్ పట్టణంలోని పిల్లి కొట్టాల్ లో ఉన్న ప్రభుత్వ వైద్య కళాశాల లోని ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం తరగతుల ప్రారంభోత్స వానికి ముఖ్యఅతిథిగా వైద్య ఆరోగ్యశాఖ మంత్రులు దామోదర్ రాజనర్సింహ, దేవాదాయ ,ధర్మాదాయ పర్యావరణ శాఖ మంత్రి కొండ సురేఖ, ఎంపీ రఘునందన్ రావు, మెదక్ ఎమ్మెల్యేమైనంపల్లి రోహిత్ రావ్, ఎమ్మెల్సీ షేరి సుభాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు వైద్య కళాశాల ప్రిన్సిపల్ రవీందర్ లు ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ తెలంగాణలో ఉన్న ప్రతి ఒక్క పౌరునికి ఉచిత నాణ్యమైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, సమాజంలో ని పౌరుల భవిష్యత్తు వైద్య విద్యార్థుల చేతుల్లో ఉందని, వైద్య వృత్తి లో రోగులకు సేవలు అందించడం తృప్తి గా ఉంటుం దన్నారు.90 శాతం వైద్యం స్థానిక ప్రాంతాల్లో జరగాలని, నగరాలకు వైద్యం కోసం రోగులు వెళ్లకుండా శ్రద్ధ వహించాలన్నారు. 220 పడకల ఆసుపత్రి భవన నిర్మాణం, నర్సింగ్ కళాశాల, పారామెడికల్ కళాశాల, అన్ని రకాల మౌలిక వసతులను వచ్చే విద్యా సంవత్సరం వరకు ప్రారంభించేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.త్వరలో 1కోటి 85 లక్షల తో మెడికల్ కళాశాలనిర్మాణం కు భూమి పూజ చేయనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం ధర్మాదాయ దేవాదాయ పర్యావరణ శాఖామంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ విద్యార్థులు వైద్య వృత్తికి న్యాయం చేయాలని, వైద్యవృత్తి చదువుతూనే టెక్నాలజీతో పోటీపడాలన్నారు. వైద్య సేవలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా సేవ చేయాలని యువ డాక్టర్లకు పిలుపునిచ్చారు.ఫ్రెండ్లీ డాక్టర్ గా ఉంటూ రోగులకు ఉత్తమ సేవలు అందించినప్పుడే వృత్తికి న్యాయం చేసిన వారు అవుతరాన్నారు. ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లి తల్లిదండ్రులకు గురువులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని విద్యార్థుల సూచించారు. అనంతరం మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనేక మెడికల్



కళాశాలలను మంజూరు చేసిందని, పేద ప్రజలకు న్యాయం చేసి మంచి వైద్యం అందించాలన్నారు. దేశవ్యాప్తంగా ఒక లక్ష ఏడు వేల ఎంబిబిఎస్ సీట్లు అందుబాటులో ఉన్నయాన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో మెదక్ ప్రభుత్వ వైద్య కళాశాలకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాలని ,ఇరవై ఎకరాల ప్రభుత్వ భూమినికేటాయించాలని, సభాముఖంగా మంత్రివర్యులకు వివరించారు.అలాగేఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావ్ మాట్లాడుతూ మెదక్ ప్రజల చిరకాల కోరిక ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటు చేయడం తనకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని, స్వతహాగా నేను వైద్యుడిని అని, మెదక్ జిల్లా ప్రజల కష్టనష్టాలు తెలిసిన వాడిగా మీ కష్టాల్లోపాలు పంచుకుంటానని ప్రజల కష్టాలు తీరుస్తానని, నేను మాటల్లో కాదు చేతల్లో పనిచేస్తూ ప్రజల బాగోగుల కోసం పని చేస్తానని తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్సీ సుభాష్ రెడ్డి మాట్లాడుతూ మెదక్ వెనకబడిన ప్రాంతానికి మెడికల్ కాలేజీ రావడం జిల్లా ప్రజల అదృష్టంగా భావిస్తున్నా మన్నారు. వైద్య కళాశాల వల్ల హైదరాబాద్ లాంటి నగరాలకు వైద్యం కోసం వెళ్లకుండా వైద్యం అందుబాటులో రావడం గొప్ప విషయం అన్నారు. ఎంబిబిఎస్ తరగతుల లో పూర్తిస్థాయిలో విద్యార్థులకు సీట్లు దక్కడం అందులో విద్యార్థినిలు ఎక్కువ సంఖ్యలో ఉండడం వల్ల ఈ ప్రాంత ప్రజలకు ఓపికతో సేవ చేసే విద్యార్థులు దొరికారన్నారు. రాజకీయాలు అతీతంగా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవాలని, నర్సింగ్ కళాశాల మంజూరు చేయాలని ,పూర్తిస్థాయి భవన నిర్మాణం ఏర్పాటు చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీవో రమాదేవి, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్,వైస్ చైర్మన్ మల్లిఖార్జున్ గౌడ్ ఏరియా సూపరింటెండెంట్ శివదయల్ తదితరులు ఉన్నారు.





## తరాల మమత మృతికి నివాలులర్పించిన మొగుళ్ళ కుమార్ గౌడ్

### కాంగ్రెస్ పార్టీ నాయకులు మొగుళ్ళ కుమార్ గౌడ్



**నవభూమి జనగామ ప్రతినిధి అక్టోబర్(24)-** తరాల.మమత మృతికి కాంగ్రెస్పార్టీ నాయ కులు మొగుళ్ళకుమార్ గౌడ్ బుధవారం సాయంత్రం నివాళులర్పించారు.పాలకుర్తి మండలకేంద్రంలోని కాంగ్రెస్పార్టీ నాయకులు గ్రామమాజీ ఉపసర్పంచ్ తరాల.చంద్రబాబు అన్న భార్య మమత అనారోగ్యంతో మృతి చెందారు.ఈసందర్భంగా వారి కుటుంబ సభ్యులను మొగుళ్ళ.కుమార్ గౌడ్ కలసి పరామర్శించి ఓదార్చారు.

## అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులపై అధికారులతో కలెక్టర్ సమీక్ష

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



**జనగామ నవభూమి ప్రతినిధిఅక్టోబర్24:** అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులపై ఎంపీడీఓ,ఏంఈఓ,ఇంజనీరింగ్ అధికారు లతో మండలాల వారీగా అదనపు కలెక్టర్ పింకెష్ కుమార్తో కలిసి కలెక్టర్ గురువారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో కలెక్టర్ సమీక్షించారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ పెండింగ్లో ఉన్న అమ్మ ఆదర్శ అభి వృద్ధిపనులను త్వరగా పూర్తీచేయాలన్నారు. ఆలాగే పూర్తయిన పనులకి సంబందించిన ఎంబీ రికార్డ్ లను పక్కాగా ప్రిపేర్ చేయాల న్నారు. అన్ని మండలాలలో అమ్మఆదర్శపాఠ శాలకమిటీకింద పూర్తిచేసినపనులకుసంబం ధించిన ఎంబి రికార్డ్స్ నుసంబంధితఏజెన్సీ వాళ్ళు ఈవారం రోజుల్లోపూర్తిచేసి నవంబర్ 10లోపుపంపించాలన్నారు.ఎంబి రికార్డులు ఎంపీడీవోద్వారా రావాలని,ఎంబి రికార్డులు పెండింగ్లో ఉండడానికి వీలులేదన్నారు.జిల్లా స్థాయి పరిశీలనబృందం ఎంపీడీఓ సమర్పిం చినటువంటి రికార్డులు వాస్తవమా? కాదా? అని క్షేత్రస్థాయిలో వారు పరిశీలిస్తారన్నారు మండలస్థాయిలో ఉన్నటు వంటి ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్, ఎంపీడీవో, ఎంఈఓ ముగ్గురు సమన్వయంతో పనిచేసి సకాలంలో అన్ని పనులుపూర్తిచేయాలన్నారు.అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న రోడ్ల పునర్నిర్మాన పనులకు టెండర్పూర్తిఅయ్యిందని. మండలాల వారీగా సంబంధితకాంట్రాక్టర్లతోమాట్లాడి ఆర్అండ్బి పిఆర్ శాఖఅధికారులు రోడ్ పనులనుత్వర గా అయ్యేలా పర్యవేక్షణచేయాలన్నారు ఈ సమావేశంలోజడ్పీసీ ఈఓమాధురిషా,డిఈఓ రాము, అన్ని మండలాల ఎంపీడీఓలు, ఏంఈఓలు,ఇరిగేషన్ పంచాయతీరాజ్, ఆర్ అండ్బిశాఖ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొ న్నారు

## అర్హులైన లబ్ధిదారులకు కొట్లూరులో డబల్ బెడ్రూం

**హైదరాబాద్, అక్టోబర్ 24, నవభూమి ప్రతినిధి-** కొట్లూరులో డబల్ బెడ్రూంలో అర్హులైన లబ్దారులకు ఇవ్వడం జరిగింది కానీ అక్కడ చూస్తే చాలా లోపాలు ఉన్నాయని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి సయ్యద్ ఫసి హుస్సేన్ ఆరోపించారు నాంపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం మంజూరు చేసిన కొల్లూరు లో డబల్ బెడ్ రూములు వాటర్ ట్యాంక్ గానీ ఎలక్ట్రిసిటీ పని గానీ మరి లిఫ్ట్ గాని ఓ చెడిపోవడం జరిగిందని ప్రభుత్వ ఆసుపత్రులు సౌకర్యం కూడా లేదని బస్సు సౌకర్యం మెహదీపట్నం నుండి కొల్లూరు వరకు

# జైపూర్ మండలంలో మొబైల్ ఆఫ్ ఇన్స్పెక్షన్‌లో భాగంగా సందర్శన

### ■ ఇందారం గ్రామాన్ని సందర్శించిన ఎంపీఓ బాపు రావు







**మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 24 ( నవభూమి):** జైపూర్ మండల కేంద్రంలోని ఇందారం గ్రామ పంచాయితిని మొబైల్ ఆఫ్ ఇన్స్పెక్షన్ లో భాగంగా మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపూరావు సందర్శించారు. గ్రామంలోని ఓహెచ్ఎస్ఆర్ ను సందర్శించి స్వచ్ఛమైన త్రాగు నీరు అందించాలని, క్రమం తప్పకుండా క్లోరినేషన్ చేయుట, ట్యాంకును శుభ్రం చేయించాలని పంచాయితీ కార్యదర్శికి సూచించారు. అనంతరం, ప్రభుత్వ పాటశాల ను సందర్శించి విద్యార్థులు హాజరుపై ప్రత్యేక శ్రద్ధవహించాలని, మద్యాహ్న భోజనంను పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఉపాద్యాయులు మరియు సిబ్బందికి సూచించారు. అంగన్వాడి కేంద్రమును పరిశీలించి పిల్లల హాజరు పట్టిక మరియు పోశాకాహారం మెన్యూ ప్రకారం అందిస్తున్నారా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం, పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించి, రోడ్లపై ప్లాస్టిక్ లేకుండా శుభ్రం చేయించాలని గ్రామంలో ఎక్కడా ప్లాస్టిక్ చెత్త కనబడకుండా చూసుకోవాలని ప్రతీ రోజు రహదారులు మరియు మురుగు కాలువలను శుభ్రం చేయుట గ్రామ పంచాయితీ ట్రాక్టర్ ద్వారా ఇంటింటికి చెత్త సేకరణ వంటి పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని గ్రామంలోని రోడ్లపై ఖాళీ ప్రదేశాలలో ప్లాస్టిక్ చెత్త లేకుండా శుభ్రం చేయించాలని గ్రామంలో ఎక్కడా ప్లాస్టిక్ చెత్త కనబడకుండా చూసుకోవాలని, సేకరించిన డ్రై వేస్ట్ ను, ప్లాస్టిక్ వస్తువులను సేకరించి సేగ్రిగేషన్ షెడ్ కు తరలించాలని పంచాయితీ కార్యదర్శికి మరియు పారిశుధ్య కార్మికులకు సూచించారు. తరువాత గ్రామ పంచాయితీ రికార్డులు తనిఖీ చేయడం జరిగింది. ఎంపీవో తో పాటుగా ఆర్డబ్ల్యూఎస్ డి ఈ ఏ.విద్యాసాగర్, పంచాయితి కార్యదర్శి ఏ.సుమన్, ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు మరియు గ్రామ పంచాయితీ సిబ్బంది ఉన్నారు.

# సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాల కట్టడి

### ■ ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీస్‌లతో సమానం.కాటారం ఎస్ఐ మ్యాక అభినవ్




**కాటారం,అక్టోబర్ 24 నవభూమి ప్రతినిధి:** కాటారం మండలం లోని గుమ్మల్లపల్లి గ్రామంలో గురువారం రోజున ప్రజలకు,వ్యాపారస్తులకు కాటారం ఎస్ఐ అభినవ్ సీసీ కెమెరాల పై అవగాహన సదస్సు ఏర్పాటు చేసారు.నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని,నేరాలను కట్టడి చేయవచ్చని కాటారం ఎస్ఐ మ్యాక అభినవ్ అన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్ఐ మాట్లాడుతూ నేరాల నియంత్రణ,శాంతి భద్రతలు కాపాడేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహద పడుతాయన్నారు.గుమ్మల్లపల్లి గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు,వ్యాపారస్తులు ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను అదుపు చేయవచ్చని,దొంగతనాలు నివారించేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు. రోడ్డు ప్రమాదాలు,దొంగతనాలు తదితర ఘటనలు జరిగిన పరిస్థితుల్లో సీసీ కెమెరాల ద్వారా వారిని గుర్తించి పట్టుకోవడానికి పోలీసులకు మూడో నేత్రంగా ఉపయోగపడుతుందన్నారు.ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని,ప్రతీ గ్రామంలో ప్రధాన కూడళ్లలో దాతల సహకారంతో సీసీ కెమెరా లను ఏర్పాటు చేసుకోవాలన్నారు.సీసీ కెమెరాల ఏర్పాటుతో నేర నియంత్రణ సాధ్యమవుతుందని,నేరాలకు గాని, అసాంఘిక కార్యక్రమాలు జరిగినప్పుడు సంబంధిత నిందితులను త్వరగ గుర్తించేందుకు వీలు ఉంటుందన్నారు.సీసీ కెమెరా లను ఏర్పాటు చేయడం వల్ల గ్రామాలకు మంచి గుర్తింపు లభిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో కాటారం ఎస్ఐ మ్యాక అభినవ్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పశుగణన కార్యక్రమానికి సహకారం అందించాలి

### ■ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

**నవభూమి జనగామ ప్రతినిధి అక్టోబర్,( 24)** పశుగణన కార్యక్రమంపై సమగ్ర సమాచార%శీ% అందించి పశుసంవర్ధక శాఖ అధికారులకు సహకరించాలని జిల్లాకలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు.21వ అఖిలభారత పశుగణన పోస్టర్ను జిల్లాపశువైద్య,పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గురువారం సంబంధిత శాఖ అధికారులతోకలిసికలెక్టర్ఆవిష్కరించారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 25వతేదీ నుండి ఫిబ్రవరి 28వతేదీవరకు భారతదేశ వ్యాప్తంగా నిర్వహించే అఖిల భారత పశుగణన కార్యక్రమంద్వారా ఇంటిం టికివచ్చే ఎన్యుమరేటర్ను‌సహకరించిపశు గణన సమగ్రసమాచారాన్నిఅందించాలన్నా రు.రాబోయే కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా పశు అభివృద్ధికైచేపడుతున్నవివిధపథకాలద్వారా వ్యాధి నిరోధక టీకాలు, మందులు వంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించే సదు పాయంకల్పించ బడుతుందన్నారు. పశుగణనసమాచారం సేకరణ కొరకు జనగామ జిల్లాలో 45న్యూమరేటర్స్ ఉండగా, 23 మంది సూపర్వైజర్లుతోపాటు జిల్లా నోడల్ అధికారి ఈ పశుగణన సర్వేలో పాల్గొంటున్నందున పశుపెంపకందారులు అధికారులకు సహక రించి సమగ్రసమాచారంఅందించి కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.ఈకార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ అధికారి రాధాకిషన్, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు

### భీమారం పోలీస్ శాఖ రక్తదాన శిబిరం రక్తదానం చేసిన పోలీసులు






**మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 24 (నవభూమి):** జైపూర్ మండల కేంద్రంలో ఏసీపి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో భీమవరం పోలీస్ శాఖ ఎస్సై కే.శ్వేత నిర్వహించిన పోలీస్ అమరవీరుల సంస్కరణలో భాగంగా మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు సంబంధించినటువంటి యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేయడానికి ముందుకు వచ్చారు. పోలీస్ సిబ్బంది లో కూడా హెడ్ కానిస్టేబుల్ ఆనంద్ పాల్ మరియు భీమారం యువకులు రక్తదాన శిబిరంలో పాల్గొనడం జరిగింది. సందర్భంగా ఏసీపి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అన్నదానం చేస్తే ఒక పూట ఆకలి తీరొచ్చు విద్య దానం చేస్తే జ్ఞానం పొందవచ్చు అదే రక్తదానం చేస్తే ప్రాణదాతలు కావచ్చు అందుకే అన్ని దానాల కంటే రక్తదానం గొప్పది.రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి అని యువకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏసిపి వెంకటేశ్వర్లు, భీమారం ఎస్సై కొలగాని శ్వేత మరియు సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ ఆనంద్ పాల్,కిరణ్,హొంగార్డు లక్ష్మన్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థినిలకు సైకిల్‌ల ప్రధానం



**చొప్పదండి, అక్టోబర్ 24 (నవభూమి):** చొప్పదండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినిలకు డబ్ల్యూ డి డబ్ల్యూ ఎస్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు జమున గురువారం సైకిల్లను ప్రధానం చేశారు. భూపాలపట్నం, తొగురుమామిడికుంట నుండి రోజు పాఠశాలకు వస్తున్న ఝాన్సీ, కృతిక అనే విద్యార్తినిలకు సైకిళ్లు ప్రధానం చేయడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి అభినందనలు తెలిపారు. ఉపాధ్యాయులు కృష్ణ, లక్ష్మమ్మ, సమత పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

**జన్నారం, నవభూమి :-** మండలంలోని ప్రధాన రహదారి పైడిపల్లి గ్రామ సమీపంలో గురువారం రాత్రి ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదం లొఒకరు మృతి చెందడంతో మరొకరు గాయాల పాలయ్యారు. చెరుకు గూడెం గ్రామానికి చెందిన కట్లకుంట రాజన్న 52,ముల్కల్ల రవీందర్ స్కూటీపై వస్తుండగా బండరాయిని ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో రాజన్న అక్కడికక్కడే మృతి చెందగా, తీవ్ర గాయాలపాలైన రవీందర్‌ను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. వీరిద్దరు దండేపల్లి మండలం పెద్దయ్యదేవుడిని దర్శించుకుని తిరిగి వస్తుండగా ప్రమాదం జరిగింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు స్థానిక ఎస్ఐ గుండేటి రాజవర్ధన్ తెలిపారు.

# ఉద్యోగులకు అండగా ఉంటాం

- రంగారెడ్డి జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ కే. రామారావు
- రంగారెడ్డి జిల్లా తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** రంగారెడ్డి జిల్లా తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘాన్ని బలోపేతం చేయడంలో భాగంగా షాద్ నగర్ డివిజన్ ని సందర్శించి పలువురి అధికారులను కలవడం జరిగింది. ఈ సందర్భంగా గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ లోని గెజిటెడ్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని మరియు వారికి అండగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఆ తర్వాత మున్సిపల్ కమిషనర్ ఆఫీసులో గెజిటెడ్ అధికారులతోని ముఖ్య సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ సైనిక అధికారుల సమస్యలను మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకురావడం జరిగింది.మున్సిపల్ కమిషనర్ సానుకూలంగా స్పందించి అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. తదుపరి షాద్ నగర్ డివిజన్లోని డివిజనల్ సబ్ ట్రెజరీ కార్యాలయం, తహసిల్దార్ కార్యాలయం, రెవెన్యూ డివిజనల్ కార్యాలయం, పాలిటెక్నిక్ కాలేజ్ మరియు గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ లను సందర్శించి అక్కడి గెజిటెడ్ అధికారులు కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ కే. రామారావు, కార్యదర్శి శ్రీనేష్ కుమార్ నోరి, అసోసియేట్ ప్రెసిడెంట్ వెంకటేష్, వైస్ ప్రెసిడెంట్లు నూతన కంటి వెంకట్, అలివేలు మంగ, బాలరాజు గౌడ్, జాయింట్ సెక్రెటరీ అనిత, ఆర్గనైజింగ్ సెక్రటరీ సైదమ్మ, మహేష్ మరియు ఇతర గెజిటెడ్ అధికారులు పాల్గొన్నారు.

# తక్కువ ధరకే నాణ్యమైన సరుకులు ప్రజలకు అందిస్తాం

- రెడ్ రోజ్ గ్రూప్స్ ఆఫ్ చైర్మన్ సయ్యద్ హామీదుద్దీన్
- షాద్ నగర్‌లో రెడ్ రోజ్ షాపింగ్ మార్ట్ ప్రారంభోత్సవం
- హాజరైన ఎమ్మెల్సీ ఎన్. నవీన్ కుమార్ రెడ్డి
- ప్రారంభోత్సవానికి హాజరైన పలువురు పట్టణ ప్రముఖులు

**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** తక్కువ ధరకే నాణ్యమైన సరుకులు వస్తువులు ప్రజలకు అందాలన్నదే తమ ముఖ్య ఉద్దేశమని అందుకోసమే రాష్ట్ర వ్యాప్తంగా రెడ్ రోజ్ షాపింగ్ మార్ట్ లను విస్తృత పరుస్తున్నట్లు రెడ్ రోజ్ గ్రూప్స్ ఆఫ్ చైర్మన్ సయ్యద్ హామీదుద్దీన్ తెలిపారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని పాత హైవే రోడ్డులో రెడ్ రోజ్ మార్ట్ ను గురువారం రెడ్ రోజ్ గ్రూప్స్ ఆఫ్ చైర్మన్ సయ్యద్ హామీదుద్దీన్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి, టీయూడబ్ల్యూజే 143 రాష్ట్ర సహాయ కార్యదర్శి జర్నలిస్ట్ కెపి, మున్సిపల్ చైర్మన్ కె. నరేందర్, ప్రముఖ రియాల్టర్ సయ్యద్ ఇబ్రహీం, పిసిసి సభ్యులు మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, యువ నాయకులు ముబారక్ ఖాన్, సయ్యద్ మునవర్ అలీలతో పాటు రెడ్ రోజ్ గ్రూప్ మేనేజింగ్ సీఈఓ జీశానుద్దీన్, సయ్యద్ ఇర్ఫానుద్దీన్, జీశానుద్దీన్ జియా ఉర్రహ్మాన్ డైరెక్టర్ మహమ్మద్ మిస్బాహుర్ రెహ్మాన్, మహమ్మద్ ఆసిఫ్, అబు అహమల్, ఆశాన గ్రూప్స్ అధినేత యూసుఫ్ బామస్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రెడ్ రోజ్ గ్రూప్స్ ఆఫ్ చైర్మన్ సయ్యద్ హామీదుద్దీన్ మాట్లాడుతూ.. నాణ్యమైన ధరలకే ప్రజలకు వస్తువులు సరుకులు అందించాలని ఉద్దేశంతో ఇక్కడ రెడ్ రోజ్ మార్ట్ ను ప్రారంభించినట్టు తెలిపారు. ఇది నాల్గవ బ్రాంచ్ అని వారు పేర్కొన్నారు. సరసమైన ధరలకు నాణ్యమైన కిరాణా సరుకులు అదేవిధంగా వస్త్రాలు తదితర వస్తువులు లభిస్తాయని వారు పేర్కొన్నారు. ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. తిరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఇంత పెద్ద ఎత్తున మార్ట్ ప్రారంభించి ప్రజలకు అందుబాటులో అన్ని సౌకర్యాలు ఇక్కడ లభించేలా ఏర్పాటు చేయడం శుభ పరిణామం అని తెలిపారు. ప్రతి చిన్న వస్తువు కొనుగోలు చేయడానికి హైదరాబాద్ వెళ్లకుండా అన్ని వస్తువులు ఇక్కడే లభించే విధంగా రెడ్ రోజ్ షాపింగ్ మార్ట్ ను ప్రారంభించడం ఎంతో మంచి విషయం అని అన్నారు. వ్యాపారంగంలో మంచి విశ్వాసంతో దూసుకుపోవాలని ఆయన కోరారు. మున్సిపల్ చైర్మన్ కె నరేందర్ మాట్లాడుతూ.. ప్రజలకు అందుబాటులో ధరలతో సరుకులు అందించాలని సూచించారు. అదేవిధంగా సయ్యద్ ఇబ్రహీం, మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, జర్నలిస్ట్ కేపి తదితర అతిథులు మాట్లాడుతూ.. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నాణ్యమైన సేవలు అందిస్తూ వ్యాపార రంగంలో ఎంతో విశ్వాసంతో ప్రజలకు సేవ చేసేందుకు ముందుకు వచ్చిన రెడ్ రోజ్ గ్రూప్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులను అందరిని సంస్థ నిర్వాహకులు సన్మానించారు. రెడ్ రోజ్ గ్రూప్ కు సంబంధించిన రెడ్ రోస్ మార్ట్ ఇక్కడ ప్రారంభం కావడంతో ప్రజల్లో విశేష స్పందన లభించింది.









# కార్తీక మాసం నెల రోజుల పాటు కొబ్బరికాయలు పూజా సామాగ్రి అమ్ముకునేందుకు వేలం దక్కించుకున్న సి హరీశ్వర్

**వివరాలు వెల్లడించిన ఆలయ కమిటీ ఈవో టి నరేందర్**



**వికారాబాద్ అక్టోబర్ 23 నవభూమి జిల్లా ప్రతినిధి-** శ్రీ అనంత పద్మనాభ స్వామి దేవాలయం అనంతగిరి నందు కార్తీక మాసం ఒక్క నెల రోజులు 1.11.2024 నుండి 30.11.2024 వరకు కొబ్బరి కాయలు మరియు దీపారాధన సామాగ్రి అమ్ముకొనే హక్కు వేలం పాట ఈ రోజు అనంతగిరి దేవాలయం లో నిర్వహించనైనది.. కొబ్బరి కాయలు అమ్ముకొనే హక్కు మరియు దీపారాధన సామాగ్రి అమ్ముకొనే హక్కు గురించి గురించి శ్రీ హరీశ్వర్ తండ్రి మహేశ్వర్ %=/శీ% వికారాబాద్ రూ.3,85,000/- లు (కొబ్బరికాయలు) దీపారాధన గురించి 1,00,000/- హెచ్చు పాట పాడి హక్కు పొందటం జరిగింది.. ఇట్టి వేలం దేవదాయ ధర్మాదాయ శాఖ అధికారుల సమక్షం లో జరిగిందని ఆలయ ధర్మకర్త ఎన్ పద్మనాభం ఈవో టి నరేందర్ తెలిపారు

# అంత్యక్రియలకు రామకృష్ణ సేవ సమితి ఆర్థిక సాయం



**చొప్పదండి ,అక్టోబర్ 24 ( నవభూమి):** భూపాలపట్నం రోడ్డు చర్చి సమీపంలో ఉండే ఎనగందుల సుకుమార్( 38) అనే వ్యక్తి మృతి చెందగా అంత్యక్రియల కోసం రామకృష్ణ సేవా సమితి ఆర్థిక సాయం అందించింది. మృతుని కుటుంబం పేదవారు కావడంతో సమితి ఉపాధ్యక్షుడు ఉడుత శంకరయ్య 5000 రూపాయలు సాయం అందించారు. సేవా సమితి అధ్యక్షులు కొక్కుల కనకయ్య, సభ్యులు పడకండి కృష్ణ పాల్గొన్నారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మున్సిపల్ మాజీ చైర్పర్సన్

**జడ్చర్ల నవభూమి ప్రతినిధి:** జడ్చర్ల మున్సిపల్ కార్యాలయంలో బిల్ కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న శాగ ఆంజనేయులు యాదమ్మ కూతురి వివాహ వేడుకల్లో గురువారం జడ్చర్ల మున్సిపల్ మాజీ చైర్పర్సన్ దోరేపల్లి లక్ష్మీ రవీందర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆమె ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.





# గౌడ గీత కార్మికులకు కాటమయ్య రక్ష కిట్లను పంపిణీ చేసిన పాలకుర్తి ఎమ్మెల్యే

**■ పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి**



**జనగామ నవభూమి ప్రతినిధి అక్టోబర్24:** జిల్లాలోనిపాలకుర్తి మండలకేంద్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన గీతకార్మికులకుకాటమయ్యరక్షకిట్లనునియో జక వర్గఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి చేతులమీదుగా గురువారం పంపిణి చేశారు ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,గౌడ గీత కార్మికులు ఎలాంటి ఇబ్బందులకు గురి కాకుండా ఆరోగ్యంగా ఉండాలని ప్రభుత్వం పెద్ద మనసుతో ఆలోచిస్తూ ప్రతిగీతకార్మికు లందరికి కాటమయ్య రక్ష సేఫ్టి కిట్లను అంద జేయడానికి ముందుకు వెళుతున్నదన్నారు పాలకుర్తి,దేవర్పుల,కొడకండ్ల మండలాలకు చెందిన35మందిగౌడగీతకార్మికులకుకాటమ య్యరక్షసేఫ్టి కిట్లనుఅందజేయడం జరిగింద న్నారు.ఈయొక్కఅవకాశాన్నిగీతకార్మికులు సద్వినియోగ పరచుకోగలరని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ,శాఖ అధికారి బి.రవీందర్, ఎక్సైజ్అధికారులుసీఐసంతోష్ రెడ్డి ఎస్సై పద్మజ జిల్లా టాడీ టాపర్ ట్రైనర్ గూడ రవీందర్,బ్లాక్ కాంగ్రెస్పార్టీ అధ్యక్షులు రాపాక. సత్యనారాయణ, పాలకుర్తి, దేవర్పుల కొడకండ్ల,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరగాన. కుమార స్వామిగౌడ్, నల్లా. శ్రీరాములు, ధరావత్ సురేష్ నాయక్,బీసీవెల్ఫేర్ వసతిగృహాలవార్డెన్లులక్ష్మినారాయణ,మధార్,బీసీ వెల్ఫేర్ శాఖ కార్యాలయ సిబ్బంది కిరణ్కుమార్, కుమారస్వామి, శేఖర్,గణేష్, సురేష్ దినేష్, గౌడ కులస్తులు, నాయకులు పార్టీ శ్రేణులు,తదితరులు, పాల్గొన్నారు..

# చటాన్‌పల్లి బ్రిడ్జి పనులను త్వరగా పూర్తి చేయాలి

**■ ఎన్ హెచ్ 44కు అదనపు ఫ్లయ్ ఓవర్‌ను మంజూరు చేయాలనీ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి వినతి**

**■ వెంటనే స్పందించి రైల్వే రైల్వే జీఎంను అదేశించిన కిషన్ రెడ్డి**

**■ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి**



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** చటాన్ పల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు ఆగిపోవడంతో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, బ్రిడ్జి పనులను త్వరగా పూర్తి చేయాలనీ అదేవిదంగా ఎన్ హెచ్ 44కు వెళ్ళడానికి రైల్వే గేట్ దగ్గర అదనంగా మరొక ఫ్లై ఓవర్ ను మంజూరు చేయాలనీ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డికి విన్నవించారు. సికింద్రాబాద్ రైల్వే నిలయంలో జరిగిన సమావేశంలో శ్రీ వర్ధన్ రెడ్డి లేఖను అందజేశారు. కిషన్ రెడ్డి వెంటనే స్పందించి రైల్వే జిఎంను అదేశించారనీ వీడియోకు తెలిపారు ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. చటాన్ పల్లి బ్రిడ్జి పనులను ఆపడంతో ప్రజలు ఎన్నో రోజులుగా నానా అవస్థలు పడుతున్నారని అన్నారు. త్వరగా బ్రిడ్జి పనులను పూర్తి చేయాలనీ అదేవిదంగా ఎన్ హెచ్ 44 కు వెళ్ళడానికి అదనంగా ఫ్లై ఓవర్ ను ప్రారంభించాలని అన్నారు. ఈ అంశాన్ని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తే వారు వెంటనే స్పందించి రైల్వే జిఎంకు అదేశించారనీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా బ్రిడ్జి పనులకు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన అనుమతులను ఇస్తే వెంటనే నూతన ఫ్లై ఓవర్ పనులను ప్రారంభిస్తామని రైల్వే అధికారి అన్నారని శ్రీవర్ధన్ రెడ్డి తెలిపారు.. కేపి

# ఐకేపీ సెంటర్‌ను ప్రారంభించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శివరాజ్ యాదవ్

**■ జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, బసుక. శివరాజ్ యాదవ్**



**నవభూమి జనగామప్రతినిధి అక్టోబర్ (24)** జిల్లాలోని జనగామ మండలం శామీర్ పేట గ్రామంలో ఐకెపి సెంటర్ను మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ ముఖ్య అతిధులుగా పాల్గొని గురువారం ప్రారంభిం చారు.. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని తగు నాణ్యత ప్రమాణా లు పాటిస్తూ తెచ్చిన వడ్లు ఐకేపీ సెంటర్లో నియమ నిబంధనల ప్రకారం ప్రభుత్వ%శీ% ప్రక టించిన మద్దతుధరను పొందవలసిందిగా రైతులకు తెలియజేస్తూ మాట్లాడారు.అదే విధంగా సన్నారకం వడ్లకి రాష్ట్రప్రభుత్వం ప్రకటించిన500/-బోనస్ గురించి తెలియ జేయడం జరిగింది. ఈకార్యక్రమంలో గ్రామ రైతులు,పీసీసీ సభ్యులు చెంచరపు. శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షులు లింగాల. నర్సిరెడ్డి ఎస్సీ సెల్ జిల్లాఅధ్యక్షులు గనిపాక మహేం దర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నర్సింగ్ రావు ,శ్రీనివాస్ ,కొండల్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ నిమ్మతి.మహేందర్ రెడ్డి, డైరెక్టర్లు వంగల మల్లరెడ్డి,జీనుకలరాజు,గ్రామశాఖఅధ్యక్షులు చాడగొండ కృష్ణారెడ్డి,గ్రామ కాంగ్రెస్ శాఖ సీనియర్ నాయకులు చాడ గొండ రాంరెడ్డి ,తోట.సిద్దులు కదకంచి .వీరమల్లులక్ష్మీనారా యణ,రాములు కమలాకర్ నరేందర్,ప్రవీణ్, కుమార్ ,బషీర్ లక్ష్మీప్రసాద్ ,వెంకట్, మహేష్ ,పృథ్వీరాజ్, ప్రకాష్, మౌలానా,రాజు సందీప్, సురేష్ ,రాజశేఖర్ ,నవీన్ ,చత్రపతి ,పవన్ , యాకుపాషా గ్రామ రైతులు బనుక బిక్షపతి, జిల్లెల నర్సయ్య, అంజయ్య మేకలనటరాజ్, నాయకులు సంతోష్ మధు ఉపేందర్,రాజు, పోషయ్య ,అధికారులు ఏపిఎం ఇందిర,సీసీ శంకర్, జిల్లానాయకులు, మండల నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు గ్రామ యూత్కాంగ్రె స్నాయకులు, మహిళ సంఘాలనాయ కురాలు అధికారులు, ఐకేపీ సెంటర్ నిర్వాహ కులు వివిధ పార్టీల నాయకులు ,గ్రామప్రజలు, పాల్గొన్నారు

# వీపనగండ్ల గ్రామ అభివృద్ధి కోసం మంత్రి జూపల్లిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



**వీపనగండ్ల అక్టోబర్ 25 నవభూమి-** వీపనగండ్ల మండల కేంద్రంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించి మంత్రి జూపల్లి కృష్ణారావు నీ కలిసి పలు అభివృద్ధి పనుల కోసం త్వరగా పనులు ప్రారంభించి వేగవంతం చేసే విధంగా చూడాలని మంత్రిని కోరిన మండల నాయకులు,పలు అంశాలు మంత్రి దృష్టికి తీసుకువెళ్లినవి వీపనగండ్ల మండల గ్రామ నాయకులు, 1. మండల కేంద్రంలో నిర్మించి వదిలేసిన విద్యుత్ కార్యాలయాన్ని తిరిగి వినియోగంలోకి తీసుకురావడం,2. తాసిల్దార్ కార్యాలయానికి నూతన భవనాన్ని నిర్మించుట,3. మండల మహిళా సమైక్య భవనాన్ని నిర్మించుట,4. గ్రామ మహిళా సంఘ భవన నిర్మాణాన్ని చేపట్టుట. 5.గ్రామ పంచాయితీ భవన నిర్మాణాన్ని చేపట్టుట, 6. గ్రామంలోని మూడు అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలను నిర్మించుట,7. గురుకుల పాఠశాల నిర్మాణానికి నిధులు కేటాయించుట, 8. తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టి వెంటనే ఎస్సీ గురుకల పాఠశాలను వీపనగండ్లకు తరలించుట,9. విద్యుత్తు సబ్ స్టేషన్ సిబ్బందికి నూతన భవనాన్ని నిర్మించుట,10. పశు వైద్య పాత బిల్డింగును తొలగించి మండల స్థాయి పశువైద్యశాలను నిర్మించుట,11. మండల కేంద్రంలోని పశు వైద్యశాలకు డాక్టర్ ను నియమించుట.12. 30 పడకల ఆసుపత్రికి వైద్య సిబ్బంది పెంచే విధంగా చొరవ తీసుకోవాలని నాయకులు మంత్రి జూపల్లిని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోదల బీరయ్య, మాజీ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు ఎత్తం కృష్ణయ్య, ఎస్ వెంకటయ్య, బస్వరాజ్ గౌడ్, ఎస్ రవీందర్ రెడ్డి, మునిగొండ గోపి, భరత్ రెడ్డి, అంకలి నరసింహ, తదితరులు హాజరయ్యారు.

# ఎఐసీసీ ఎస్ఎం చైర్మన్‌కు స్వాగతం పలికిన భద్రు నాయక్

**బాలానగర్ నవభూమి ప్రతినిధి :** ఎఐసీసీ ఎస్ ఎం (సోషల్ మీడియా) చైర్మన్ సుప్రియ శ్రీనేట్, రుచిరా చతుర్వేది, టిపిసిసి సోషల్ మీడియా తెలంగాణ కోఆర్డినేటర్ పెట్టెం నవీన్, విపిన్ యాదవ్ తదితరులకు గురువారం రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ శంషాబాద్ లో ఘనంగా స్వాగతం పలకడం జరిగిందని బాలనగర్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ విభాగం అధ్యక్షుడు భద్రు నాయక్ తెలిపారు. గురువారం ఈ మేరకు ఢిల్లీ నుండి వచ్చిన కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా టీంకు పుష్పగుచ్చం శాలువాలతో స్వాగతించి సన్మానం చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో దేశంలో కాంగ్రెస్ పార్టీ బలపడుతుందని, సోషల్ మీడియా ద్వారా కాంగ్రెస్ పార్టీ ఆశయాలను ప్రజలకు కార్యకర్తలకు ఎప్పటికప్పుడు చేరవేయడం జరుగుతుందని తెలిపారు. సోనియాగాంధీ గాంధీ ఆశయాల కనుగుణంగా రాహుల్ గాంధీ నాయకత్వంలో పకడ్బందీగా ముందుకెళ్తుందని అన్నారు. సోషల్ మీడియా ప్రతినిధులకు స్వాగతం పలికిన వారిలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.



# ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు

- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి



**నవభూమి న్యూస్ ఆసిఫాబాద్ అక్టోబర్ 24, 2024 :** జిల్లాలో ఇసుక అక్రమ రవాణా పాల్పడితే కట్టిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావులతో కలిసి రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్, గ్రామీణ నీటి సరఫరా, రవాణా, పంచాయతీరాజ్, మైనింగ్, భూగర్భ జల శాఖలతో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి కమిటీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని వాగులు, నదుల నుండి ఇసుక అక్రమ రవాణాను అరికట్టే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పేదవారి ఇండ్ల నిర్మాణం, ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాలు, ప్రభుత్వం చేపట్టే పనుల కు మాత్రమే ఇసుక ఉచితంగా అందించడం జరుగుతుందని, జిల్లాలోని 10 మండలాలలోని గ్రామాలలో ఇసుక లభ్యం అవుతుందని తెలిపారు. ఈ క్రమంలో సాయంత్రం 6 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు ఇసుక రవాణా చేయడం నిబంధనల ప్రకారం నేరమని, ఈ సమయంలో విస్తృతస్థాయి తనిఖీలు నిర్వహించి అక్రమంగా ఇసుక తరలిస్తున్న వాహనాలను సీజ్ చేయాలని తెలిపారు.





అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా అరికట్టేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహించాలని, పోలీస్, రెవెన్యూ, పంచాయితీరాజ్ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. పెద్ద వంతెనలు, డ్యాములు, చెరువుల వద్ద 500 మీటర్ల లోపు సుఖ చేసినట్లయితే చర్యలు తీసుకోవాలని, జిల్లా నుండి మహారాష్ట్రలోని చంద్రపూర్, మంచిర్యాల, ఆదిలాబాద్ ప్రాంతాలకు ఇసుక తరలించే వాహనాలను తనిఖీ చేయాలని, రెబ్బెన, సిర్పూర్-టి, వాంకిడి, ఆసిఫాబాద్ లో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఇసుక డంప్ లను స్వాధీనం చేసుకొని బహిరంగ వేలం వేయాలని, అనుమతి లేని వాహనాలు ఇసుక తరలిస్తే జరిమానా విధించాలని తెలిపారు. జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను అరికట్టే విధంగా పటిష్టమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనింగ్ సహాయ సంచాలకులు గంగాధర్, డివిజనల్ పంచాయతీ అధికారి కుమార్ హుస్సేన్, వివిధ శాఖల అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల నివారణకు ప్రజలలో అవగాన కార్యక్రమాలు

- వార్షిక తనిఖీలలో భాగంగా ఐడిఎ బొల్లారం పోలీసు స్టేషన్ తనిఖీ
- అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులు, స్టేషన్ రికార్డుల పరిశీలన
- హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఉంచాలి
- ప్రజల, పరిశ్రమల భద్రతపై ప్రత్యేక దృష్టి : జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్

**సంగారెడ్డి బ్యూరో నవభూమి:** తెలంగాణ రాష్ట్ర డిజిపి డా. జితేందర్ ఆదేశాల మేరకు జిల్లాలోని వివిధ పోలీసు స్టేషన్ లలో వార్షిక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా గురువారం నాడు, సంగారెడ్డి జిల్లా, ఐడిఎ బొల్లారం పోలీసు స్టేషన్ తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, పోలీసు స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. అనంతరం పోలీసు స్టేషన్ ఆవరణ, సిబ్బంది బ్యారెక్ పరిశుభ్రత, అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులను, స్టేషన్ రికార్డులను తనిఖీ చేశారు. అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న కేసులను చెక్ చేస్తూ.., అధిక పరిశ్రమలు ఉండటం వలన ఎక్కువగా ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన మైగ్రేట్ లేబర్ ఎక్కువగా ఉంటారని, సిటీ పరివాహక ప్రాంతం కావున ఎక్కువగా సాఫ్ట్ వేర్ ఉద్యోగులు బొల్లారం, అమీన్ పూర్ ప్రాంతాలలో ఉండటానికి ఇష్టపడతారని, అదే అదునుగా దొంగలు చేతివాటం చూపుతారని అన్నారు. తరుచూ వాహనాల తనిఖీ, నాకాబంది వంటి స్పెషల్ డ్రైవ్స్ చేపట్టి అనుమానిత వ్యక్తులను అదుపులోకి తీసుకోవాలని అన్నారు. పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ, కేడి, సస్పెక్ట్ లను తరుచూ చెక్ చేస్తూ, ఆన్లైన్ రికార్డులలో అప్డేట్ చేయాలన్నారు. యన్.బి.డబ్ల్యూ ఎగ్జిక్యూషన్ లో ఎలాంటి అలసత్వం చూపరాదని, అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న కేసుల చేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని, నాణ్యమైన ఇన్వెస్టిగేషన్ త్వరితగతిన పూర్తి చేసి, బాధితులకు అండగా ఉండాలని సూచించారు. జిల్లాలో ఆల్ప్రాజోలం తయారి, నిషేదిత గంజాయి, గుట్కా, పాన్ మసాలా, సిగరెట్ అమ్మకాలు, అక్రమ గ్యాస్ రీఫిల్లింగ్, అక్రమ రవాణాకు తావు లేకుండా చూడాలన్నారు. సిసి కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరిస్తూ, అన్ని అపార్మెం ట్లలో, పలు ప్రధాన కూడళ్లలో హై రెజల్యూషన్ కలిగిన సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా జిల్లాలో అధిక సైబర్ నేరాలు బొల్లారం, అమీన్ పూర్ మరియు పటాన్ చెర్వు స్టేషన్ల పరిధిలో జరుగుతున్నాయని, కమ్యూనిటీ పోలిసింగ్, సోషల్ మీడియా ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.

అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ.. విధి నిర్వహణలో నిబద్ధతతో ఉండాలని తమకు కేటాయించిన విధిని సక్రమంగా నిర్వహించినప్పుడే అధికారుల మన్ననలు పొందుతారని, చేసిన పనికి గుర్తింపు లభిస్తుందన్నారు. విధి నిర్వహణలో క్రమ శిక్షణతో ఉండాలని, స్టేషన్ కు వచ్చిన వారితో మర్యాదగా మాట్లాడాలని అన్నారు. ఆరోగ్య విషయమై తగు జాగ్రత్తలు పాటిస్తూ, ఫిట్ గా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎ.సంజీవ రావ్, పటాన్చెర్వు డిఎస్పి రవీందర్ రెడ్డి, బొల్లారం యస్.హెచ్.ఒ గంగాధర్, ఇన్స్పెక్టర్స్, ఎస్ఐ రాములు, సిబ్బంది ఉన్నారు.





# ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ప్రారంబించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ





**సంగారెడ్డి బ్యూరో నవభూమి:** తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర్ రాజనర్సింహ,అటవీ, దేవాదాయ శాఖల మంత్రి కొండ సురేఖ గార్లు సంగారెడ్డి జిల్లాలోని హత్నూర మండలం దౌల్తాబాద్ లో 1కోటి 56 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ (మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం) ను స్థానిక శాసనసభ్యులు సునీత లక్ష్మారెడ్డి, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు గారితో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మౌలిక సదుపాయాల సంస్థ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, సంగారెడ్డి జిల్లా వైద్యాధికారి డాక్టర్ గాయత్రి దేవి, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి, మాజీ శాసనసభ్యులు మదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు, మండల నాయకులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్ధిక సహాయంఅందించిన ఈదులకంటి రవీందర్ రేడ్డి





**రాయపర్తి 24 అక్టోబర్ (నవభూమి ):** రాయపర్తి మండలం, మైలారం గ్రామానికి చెందిన గ్రామ పార్టీ మైనారిటీ సేల్ అధ్యక్షుడు మహమ్మద్ పాషా గారికి బ్రెయిన్ లో బ్లాడ్ క్లాట్ అయి సర్జరీ జరుగగా హాస్పిటల్ వెళ్లి, కుటుంబ సభ్యులను అడిగి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకొని, మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరి, కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం 10000 రూ,,అందించిన రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రేడ్డిఈ కార్యక్రమంలో ఐ రేడ్డి ఎల్లా రేడ్డి, ఊళ్ళే%శీ%గుల నర్సయ్యు,,చిర్ర మల్లయ్యు తదితరులు పాల్గొన్నారు.

# నిర్ణీత వ్యవధిలోగా లక్ష్యాలను సాధించాలి

- **జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా**

**నవభూమి జనగామ ప్రతినిధి అక్టోబర్ (24)** ఉపాధిహామీ, నర్సరీలు, స్వచ్ఛ భారత్మిషన్, ప్లాస్టిక్వేస్ట్ మేనేజ్మెంట్, మహిళాశక్తి తదితర అంశాలలో నిర్దేశించుకున్న లక్ష్యాలలో ప్రగతి సాధించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అధికారులను ఆదేశించారు.జిల్లా గ్రామీ ణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న వివిధపథకాలప్రగతిని సంబంధిత అధికారు లతో గురువారం కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు)పింకేష్ కుమార్తో కలెక్టర్కలిసిసమీక్షించారు.ఈసంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఉపాధిహామీ పథకంలో వందశాతం ప్రగతిసాధించాలన్నారు. దివ్యాంగులకి కూడా అవకాశం కల్పించా లన్నారు.ఈజిఎస్పనులకుసంబందించివేత నాల చెల్లింపులలోజాప్యంచేయరాదన్నారు. నర్సరీల లక్ష్యాలను సాధించేందుకు స్థానికంగా వినియోగించే మొక్కలనుపెంచాలన్నారు అదేవిధంగా అటవీశాఖసహకారంతోన్యూట్రి షన్ ఆయుర్వేదిక్ మొక్కలు పెంచేందుకు యాక్షన్ ప్లాన్ రూపొందించుకోవాలన్నారు. స్వచ్ఛభారత్ మిషన్ పథకంకిందఇంటింటికి సోక్ పిట్లు, మరుగు దొడ్లు తప్పనిసరిగా ఉండే విధంగాచర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానం గా పాఠశాలల్లో



ఎంఆర్సిసెంటర్లలో గుర్తించి నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పనులన్నీ నాణ్యతతో చేపట్టాలని వాటిపై స్పష్టత ఉండాలన్నారు గ్రామాలలో చేపట్టే పనులకు ట్రాక్టర్, ట్యాంకర్లనువినియోగించు కోవాలన్నారు. మహిళాశక్తి పథకంలో బ్యాంకు లింకేజీ రుణాలు త్వరితగతిన మంజూరు కొరకు మండలస్థాయిలో సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. ఈసమావేశంలో జిల్లా పరి షత్ సీఈవోమాధురిషా, డిఆర్డిఏపిడివసంత, డిప్యూటీ సీఈవో సరిత, అదనపు డిఆర్డిఏ పీడీలు శ్రీనివాస్, చంద్రశేఖర్, ఎంపీడీవోలు, ఎంపిఓలు, ఏపీఎంలు తదితరులుపాల్గొన్నారు.

# ప్రయివేట్ ఆసుపత్రుల్లో సిసెక్షన్లు తగ్గాలి

- **వైద్యం అందించే ప్రతీ క్లినిక్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి**
- **ప్రతీ ట్రీట్మెంట్కి సంబంధించిన ధరలపట్టికను ప్రదర్శించాలి**
- **రోగుల వివరాలు హెచ్ఎంఎస్ సైట్లో అందుబాటులో ఉంచాలి**
- **జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**జనగామ నవభూమి ప్రతినిధి అక్టోబర్ 24:** జిల్లాలోని ప్రయివేట్ హాస్పిటల్లో ఎక్కువ శాతం సిసెక్షన్ ప్రసవాలు అవుతున్నాయని, హాస్పిటల్ యాజమాన్యం సాధారణ ప్రసవా లను ప్రోత్సాహించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్బాషాఅన్నారు.సాధారణప్రసవాలు, రిజిస్ట్రేషన్, స్కానింగ్ మొదలగు అంశాల మీద జిల్లాలోని ప్రయివేట్ హాస్పిటల్ యాజ మాన్యం వారితో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అద్వర్యంలో గురువారం కలెక్టరేట్ లోని కాన్ఫెరెన్స్ హాల్లో సమీక్షసమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు ఈసమావేశంలో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్తో కలిసి జిల్లాకలెక్టర్ మాట్లాడారు.వచ్చేనవంబర్ వరకు ప్రైవేటు హాస్పిటల్లో సి సెక్షన్ డెలివరీలు తగ్గాలని, నార్మల్ డెలివరీలు అయ్యేలా డాక్టర్లు చొరవ చూపాలన్నారు.సీ సెక్షన్ ఆపరేషన్లు ఎన్ని అవుతున్నాయో? అనే వివరాలను వైద్య, ఆరోగ్యశాఖ ద్వారా అందించిన ఫార్మాట్ ప్రకారం ప్రతినెలలో5వ తారీఖు వరకు వివ రాలను ఇవ్వాలన్నారు.ఏహాస్పిటల్ వారైతే తీరుమార్చుకోకుండా సాధారణ ప్రసవాలు కాకుండా సిసెక్షన్లను చేస్తున్నారో? వారిపై క్లినికల్ ఎస్టబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మెడికల్ ప్రాక్టీస్ చేసేప్రతీ క్లినిక్



తప్పకుండ రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.రిజిస్ట్రీషేన్ ఇంకా అవ్వ కుండా ప్రాక్టీస్ చేసుకునే హాస్పిటల్ యాజ మాన్యం వచ్చేనవంబర్15వరకురిజిస్ట్రేషన్ తప్పకుండచేసుకోవాలన్నారు.ఏట్రెట్మెంట్ .రిజిస్ట్రేషన్ ఐన హాస్పిటల్ద్వారా మాత్రమే జరగాలన్నారు.మహిళల ఆరోగ్యం గురించి ఆలోచించకుండా సిసెక్షన్లు చేసేహాస్పిటల్ల మీద అలాగే రిజిస్ట్రేషన్ లేకుండా ప్రాక్టీస్ చేసే హాస్పిటల్ల మీద స్పెషల్ టీమ్ ఎప్పటి కప్పుడు పర్యవేక్షణ చేస్తుందన్నారు టీంఇచ్చిన రిపోర్టుఆధారం చేసుకోని ఆయాప్రయివేట్ హాస్పిటల్ వారి మీద,ఎలాంటి రిజిస్ట్రేషన్ లేకుండా ప్రాక్టీస్చేసే వారిపైన చర్యలు తప్ప వన్నారు.ప్రతీ స్కానింగ్ సెంటర్ వారు ఫామ్ ఎఫ్ను పూరించి డిఎంహెచ్ఓ కార్యలయంకి పంపాలని అలాగే రేడియోలజిస్ట్ మాత్రమే స్కానింగ్ చేయాలన్నారు ప్రతీ ట్రీట్మెంట్కిసం బందించిన ధరలపట్టికను అలాగే హాస్పిటల్ రిజిస్ట్రేషన్ పత్రం అందరికి కనపడేలా ప్రతీ హాస్పిటల్లో ప్రదర్శించాలన్నారు జిల్లాలోని అన్ని ప్రయివేట్ హాస్పిటల్ లో వైద్యం తీసు కునే రోగులవివరాలు హెచ్ఎంఎస్ వెబ్ సైట్ లో అందుబాటులో పెట్టాలన్నారు. ఈసమా వేశంలో డిఎంహెచ్ఓ డాక్టర్ రవీందర్ గౌడ్, ఐఎంఎ అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాస్,వ్యాక్సినై జేషన్ ప్రొగ్రాం ఆఫీసర్స్వర్ణకుమారి,డిప్యుటీ డిఎంహెచ్ఓ సుధీర్, జిల్లాలోని అన్నిప్రైవేట్ హాస్పిటల్ డాక్టర్లు పాల్గొన్నారు

# పది రోజుల్లో వెబ్సైట్ అందుబాటులోకి వస్తుంది!

- **భవన నిర్మాణ కార్మికులకు సొంతింటి కోసం ప్రభుత్వానికి రాస్తాం**
- **జై స్వరాజ్ పార్టీ డిమాండ్కు స్పందించిన లేబర్ కమిషనర్**

**హైదరాబాద్, అక్టోబర్ 24, నవభూమి ప్రతినిధి-** తెలంగాణ లేబర్ కమిషన్ కు చెందిన వెబ్సైట్ గత మూడు నెలలుగా పని చేయకపోవడంతో భవన నిర్మాణ కార్మికులు, అసంఘటిత కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని జై స్వరాజ్ పార్టీ అధినేత కాసాని శ్రీనివాసరావు గౌడ, జై స్వరాజ్ ట్రేడ్ యూనియన్స్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు గోలుకొండ రత్నం లేబర్ కమిషనర్ కృష్ణ ఆదిత్యను కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రమాదవశాత్తు మరణం చెందిన వారు, సహజ మరణం చెందిన వారు, పాక్షిక వైకల్యం చెందిన వారు, శాశ్వత వైకల్యం చెందిన వారు తమ ఇన్సూరెన్స్ క్లెయిమ్లు చేసుకోవడానికి ఇబ్బంది పడుతున్నారని, కొత్తగా లేబర్ కార్డులు తీసుకోవడానికి, కార్డులు



రెన్యువల్ చేసుకోవడానికి వీలు లేకుండా ఉందని కేఎస్ఆర్ గౌడ కమిషనర్ కు వివరించారు. సమస్యకు సానుకూలంగా స్పందించిన కృష్ణ ఆదిత్య వెంటనే చర్యలు తీసుకుంటామని, పది రోజుల్లో వెబ్సైట్ అందుబాటులోకి వస్తుందని తెలిపారు. అలాగే భవన నిర్మాణ కార్మికులకు 250 గజాల సొంత ఇంటి స్థలం లేదా డబుల్ బెడ్రూం ఇల్లు ఇవ్వాలని గత కొన్ని నెలలుగా జై స్వరాజ్ పార్టీ ఆందోళనలు నిర్వహిస్తున్న విషయాన్ని కమిషనర్ కు గుర్తు చేయగా త్వరలో జరిగే బోర్డు మీటింగ్ లో ఈ అంశం ప్రభుత్వం దృష్టికి తెస్తామని ఆయన హామీ ఇచ్చారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి నాలుగు రోజుల జైలుశిక్ష, జరిమానా : ఎస్సై మాధవరెడ్డి



**కల్వకుర్తి,అక్టోబర్ 24,(నవ భూమి న్యూస్ కల్వకుర్తి ప్రతినిధి):-** నాగర్కర్నూల్ జిల్లా కల్వకుర్తిలో గురువారం డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరిగింది.డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లో భాగంగా కల్వకుర్తి మెజిస్ట్రేట్ ఒకరికి జైలు శిక్ష 500 రూపాయల జరిమానా విధించినట్లు కల్వకుర్తి ఎస్సై మాధవరెడ్డి తెలిపారు.కల్వకుర్తి మండలం ఎలికట్ట గ్రామానికి చెందిన ఫేక్ మా భాష డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడ్డాడు.అతడిని పోలీసులు మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచారు.విచారణ అనంతరం కల్వకుర్తి జడ్జి నాలుగు రోజుల జైలు శిక్షతోపాటు 500 రూపాయల జరిమానా విధించడం జరిగిందని కల్వకుర్తి ఎస్ఐ మాధవరెడ్డి తెలిపారు.ఎవరైనా మద్యం తాగి వాహనాలు నడిపితే డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లో పట్టుబడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై మాధవరెడ్డి తెలిపారు.

# సూరారం కాలనీ , రాజీవ్ గృహకల్ప నుంచి బస్సు సర్వీసులను పెంచాలని కోరుతూ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్‌కు వినతిపత్రం





**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 24:(నవభూమి ప్రతినిధి)** పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ డిజబుల్డ్" సభ్యులు ఎమ్మెల్యే కెపివివేకానంద్ ని కలిసి సూరారంకాలనీ , రాజీవ్ గృహకల్ప నుంచి సికింద్రాబాద్, బాలానగర్ ప్రాంతాలకు బస్సు సర్వీసులను పునః ప్రారంభించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ డిజబుల్డ్" సభ్యులు మాట్లాడుతూ కరోనాకు ముందు సూరారం కాలనీ నుంచి సికింద్రాబాద్ వరకు 20 బస్సు సర్వీసులు నడిపే వారని, కరోనా తర్వాత కేవలం సూరారం కాలనీ నుంచి ఆరు బస్సు సర్వీసులను మాత్రమే నడిపిస్తున్నారని, దీనితో సూరారం కాలనీ, రాజీవ్ గృహకల్ప ప్రజలు సుదూర ప్రాంతాలకు వెళ్లాలంటే తీవ్ర అవస్తలు పడుతున్నారన్నారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద డిపో మేనేజర్ తో ఫోన్లో మాట్లాడుతూ సూరారం కాలనీ నుంచి గతంలో మాదిరిగానే ఆర్టీసీ బస్సు సర్వీసులను పునః ప్రారంభించి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ జి.అంజయ్య గౌడ్, జనరల్ సెక్రెటరీ నరేందర్ రెడ్డి, సభ్యులు సత్యం, యు.అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాజీపేట రైల్వేజంక్షన్ డివిజన్‌గా అప్ గ్రేడ్ చేయాలి

- నష్కల్ నుండి చింతలపల్లి గూడ్స్ లైన్‌పై పునరాలోచించాలి
- రైల్వే హాస్పిటల్‌ను మల్టిస్పెషాలిటీని అప్ గ్రేడ్ చేయాలి
- దక్షిణ మధ్య రైల్వే సమావేశంలో పాల్గొన్న ఎంపీ డా. కడియం కావ్య
- వరంగల్ ఎంపి డాక్టర్.కడియం.కావ్య




**జనగామ నవభూమి ప్రతినిధి అక్టోబర్ 24:** వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో రైల్వే పెండింగ్ ప్రాజెక్టుల పనులను వెంటనే పూర్తి చేయాలని ఎంపీ డా. కడియం కావ్య కోరారు.సికింద్రాబాద్లోని రైల్ నిలయంలో దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని తెలంగాణ, కర్ణాటక ఎంపీలతో దక్షిణ మధ్య రైల్వే జిఎం అరుణ్ కుమార్ జైన్ గురువారం నిర్వహిం చిన సమావేశంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొని మాట్లాడారు.ఈసమావేశంలో వరంగల్ పార్ల మెంట్ నియోజకవర్గ పరిధిలో చేపట్టాల్సిన కొత్త రైల్వే లైన్లు, రైల్వే అండర్ బ్రిడ్జు, ఫుట్ ఓవర్ బ్రిడ్జులెవల్ క్రాసింగ్ గేట్లు,నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులు, కొత్త ప్రాజెక్టులు తదితర అంశాలను ఎంపీ రైల్వే అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. దక్షిణ మధ్య రైల్వేకు ముఖ ద్వారంగాఉన్నకాజీపేట రైల్వే జంక్షన్ను డివి జన్గా అప్గ్రేడ్ చేయాలని,ఆదిశగారైల్వేబోర్డు రైల్వేమంత్రికి ప్రతిపాదనలు పంపాలని కోరారు.కొత్తగాచేపట్టనున్న నష్కల్ టు చింతల పల్లి గూడ్స్ రైల్ లైన్ నిర్మాణంపై పునరాలో చన చేయాలన్నారు.కొత్తలైన్ప్రతిపాదనలపై స్థానికప్రజాప్రతినిధులను ,రైతులనుసంప్రదిం చకుండా నిర్ణయం తీసుకున్నారని దింతో స్థానిక రైతులనుండి వ్యతిరేకత వస్తుందని వివ రించారు.కాజీపేట జంక్షన్లోని హాస్పిటల్లో సిబ్బంది కొరత తీవ్రంగా ఉందని అన్నారు. వెంటనేహాస్పిటల్లో సిబ్బంది నియమాకాన్ని చేపట్టడంతో పాటు మహిళా డాక్టర్ను ఆపా యింట్ చేయాలనికోరారు. మ్యానిఫాక్చర్ యూనిట్ను కోచ్ ఫ్యాక్టరీగా అప్గ్రేడ్ చేసినం దుకు రైల్వేశాఖకు ఎంపీ ధన్యవాదాలు తెలి పారు.ఫాతిమానగర్ఆర్ఓబినిర్మాణపనులు నత్తనడక ననడుస్తున్నాయని, కావునవెంటనే నిర్మాణ పనులను పూర్తిచేయాలనిఅన్నారు. కాజీపేటజంక్షన్లో సరిపడా ప్లాట్ఫామ్స్ లేనం దున రైళ్ళరాకపోకలకుఇబ్బందులు ఏర్పడు తున్నాయని కావున ప్లాట్ఫామ్లను పెంచాల నికోరారు. కాజీపేటజంక్షన్ ఆవరణలో బస్టాండ్ లేకప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారని తెలిపారు. కావున బస్టాండ్ ఏర్పాటు స్థలం కేటాయించాలని కోరారు.ఎంపీ ప్రస్తావించిన అంశాలపైసానుకూలంగా స్పందించిన రైల్వేఅధికారులు రానున్నబోర్డు మీటింగ్లోపై అంశాలను బోర్డుదృష్టికి తీసుకు వెళ్తామని తెలిపారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజలు, పాలకులతో పాటు ప్రభుత్వ అధికారులు ఎంతో కీలకం

- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ హెచ్చరిక



**కుత్నిబుల్లాపూర్ అక్టోబర్ 24, నవభూమి ప్రతినిధి-** మున్సిపల్ కార్యాలయం సమావేశంలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై కార్పొరేషన్ పరిధిలోని వివిధ డివిజన్లలో నిర్మాణ దశలో ఉన్న పనులపై, పెండింగ్ పనులను అడిగి తెలుసుకున్నారు.ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజలు, పాలకుల తో పాటు ప్రభుత్వ అధికారులు, సిబ్బంది పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ప్రజలు రోగాల బారిన పడకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం చేస్తే ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.చెత్త తరలింపులో నిర్లక్ష్యం వద్దుచెత్తను తరలించడంలో శానిటేషన్ అధికారులు నిర్లక్ష్యం వహించకుండా అన్ని చర్యలు చేపట్టి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలి. అధికారుల నిర్లక్ష్యంతో ప్రజలకు ఇబ్బందులు కలిగితే చర్యలు తప్పవు.

ఓపెన్ జిమ్ లను సక్రమంగా నిర్వహించాలి కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్ లలో ఇప్పటికే ఉన్న ఓపెన్ జిమ్, పార్కులను సక్రమంగా నిర్వహించడంతో పాటు నూతన ఓపెన్ జిమ్ ల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించాలి. అదేవిధంగా పార్కుల్లో అవసరానికి అనుగుణంగా ఒకటి లేదా రెండు హై మాస్ లైట్లను ఏర్పాటుచేయడంతో పాటు ఉచిత మంజీరా నీటి కనెక్షన్ ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కాలనీలలో ప్యాచ్ వర్క్ పనులను వెంటనే పూర్తిచేయాలి.వివిధ అభివృద్ధి పనుల నిమిత్తం ఎటువంటి ముందస్తు అనుమతులు లేకుండా కాలనీలలో తవ్విన సీసీ రోడ్ల ప్యాచ్ వర్క్ పనులను తాత్సారం చేయకుండా వెంటనే పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలి. అదేవిధంగా ప్రగతి నగర్ స్మశాన వాటికలో బోరెవెల్, విద్యుత్ దీపాల ఏర్పాటుతో పాటు వాటి నిర్వహణపై చర్యలు చేపట్టాలన్నారు.ఈ సమీక్ష సమావేశంలో మేయర్ కొలన్ నీలా గోపాల్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ధన్ రాజ్ యాదవ్, ఇంచార్జ్ కమిషనర్ దిలీప్ కుమార్, కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, వివిధ విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రేటర్ హైదరాబాద్ 24 నియోజకవర్గలలోని 150 డివిజన్లు

**హైదరాబాద్, అక్టోబర్ 24, నవభూమి ప్రతినిధి-** గ్రేటర్ హైదరాబాద్ 24 నియోజకవర్గలలోని 150"డివిజన్లు.1450బస్తీ లలో ఉండే మాల సామాజికవర్గం ప్రజలను 5"లక్షల పైగా తరలించే బాధ్యత ను ఎస్సీవర్గీకరణ వ్యతిరేక పోరాట యాక్షన్ కమిటీ చైర్మన్. రాష్ట్ర కన్వీనర్. కో కన్వీనర్లు..బాధ్యత తీసుకున్నారు.. దానిలో భాగమే. ఈరోజు.ఎస్సీవర్గీకరణ వ్యతిరేకపోరాట యాక్షన్ కమిటీ.. ఆధ్వర్యంలో ఖైరితాబాద్ నియోజకవర్గంలోని తుమ్మల బస్తీ. బాలాపూర్, వీర్ నగర్ పలుమాలబస్తీ అధ్యక్షులు ఎస్.చెన్నయ్య . గంట మోహన్ రావు .మహేష్ . బాలాపూర్ స్థానిక పంచాయితీ సభ్యులు. త్యాగరాజు నర్సింగ్ రావు అధ్యక్షులు పలు మాల నాయకులు. సనత్ నగర్.. రాజు బాల్కమ్ పేట్ సురేష్.. బిట్ల నర్సింగ్రావు పలువురు నాయకులు గౌరవ చెన్నూర్ ఎమ్మెల్యే ని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.. నియోజకవర్గములో ఉండే మండలాలు కాలనీలు, బస్తీలలో ఉండే మాల యువతీ. యువకులు మహిళ. విద్యార్థి. ఉపాధ్యాయ. కార్మిక సంఘాలను యువతీ యువకులను కుటుంబ సామెతంగా అందరిని సభకు తరలించే బాధ్యత తీసుకోవాలని చెన్నూరు ఎమ్మెల్యే ఎస్సీవర్గీకరణ వ్యతిరేక పోరాట యాక్షన్ కమిటీ ప్రత్యేక బాధ్యత తీసుకోవలని కోరరు ... .. వివిధ బస్తీ పెద్దలను మీ నియోజకవర్గం నుండి ఎక్కువ సంఖ్యలో తీసుకురాలవని కోరారు అందుకు మాల బస్తీ పెద్దలు......సానుకూలత వ్యక్తం చేశారు

